
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





ప్రాణ యోగ ఆశ్రమం సందర్శించిన శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి

లోపలి పేజీలో


కాకినాడ | సంపుటి:01 | సంచిక:84 | బుధవారం | ఏప్రిల్ 09, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# పీ4ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థ

**-ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా 'స్టేట్ లెవెల్ సొసైటీ'**

**-కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు 'మార్గదర్శి'లను గుర్తించాలి**

**-పీ4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరోపావర్టీ-పీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి.

మిగతా 2లో

## అమరావతిలో సీఎం చంద్రబాబు సొంత ఇలు.. నేడు శంకుస్థాపన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సీఎం చంద్రబాబు నేడు (ఏప్రిల్ 9) శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 8:51 గంటలకు సీఎం కుటుంబసభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. వెలగపూడిలోని సచివాలయం వెనక E9 రహదారి పక్కనే సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణం జరుగనుంది.సీఎం చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. రాజధానిలో సొంతింటి నిర్మాణం కోసం చంద్రబాబు కుటుంబం రైతుల నుంచి 5 ఎకరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో శంకుస్థాపన కార్యక్రమానికి ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి.

# రాష్ట్రంలో పూర్తిగా కొరవడిన శాంతి భద్రతలు

**-పూర్వపు బీహార్‌ను తలపిస్తున్న పరిస్థితులు**

**-స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి దౌర్జన్యం**

**-ఏ మాత్రం బలం లేకున్నా గెల్చేందుకు యత్నం**

**-అన్ని చోట్లా యథేచ్ఛగా కొనసాగిన దాడుల పర్వం**

**-చంద్రబాబు మెప్పు కోసం పోలీసులు పని చేయొద్దు**

**-అలాంటి పోలీసులను ఏ మాత్రం ఉపేక్షించబోము**

**-వారిని ప్రజల ముందు దోషులుగా నిలబెడుతాం**

**-ప్రతి పోలీసు అధికారి ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలి**

**-వైసీపీ అధినేత జగన్**





**ప్రజాభూమి ప్రతినిధి,శ్రీ సత్యసాయి జిల్లా,పాపిరెడ్డిపల్లి:**

రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా కొరవడ్డాయని, ఇక్కడి పరిస్థితులు పూర్వపు బీహార్‌ను తలపిస్తున్నాయని వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్ తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి దౌర్జన్యానికి అంతు లేకుండా పోయిందని, ఎక్కడా ఏ మాత్రం బలం లేకున్నా గెల్చేందుకు ప్రయత్నించారని, ఆ దిశలోనే అన్ని చోట్లా యథేచ్ఛగా దాడుల పర్వకం కొనసాగించిందని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లిలో మీడియాతో మాట్లాడిన ఆయన వెల్లడించారు.

మిగతా 2లో

## అగ్నిప్రమాదం వల్ల మార్క్‌శంకర్ ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది

**-అరకు పర్యటనలో ఉండగా మార్క్ శంకర్‌కు గాయాలైనట్లు ఫోన్ వచ్చిందన్న పవన్ కల్యాణ్**

**- సుమారు 30 మంది చిన్నారులు సమ్మర్ క్యాంపులో ఉండగా ప్రమాదం జరిగిందన్న పవన్ కళ్యాణ్**



2

## అమల్లోకి వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం సుప్రీంకోర్ట్‌ను ఆశ్రయించిన ముస్లిం సంఘాలు



న్యూఢిల్లీ: ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 మంగళవారం (ఏప్రిల్ 8) నుంచే అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో పాస్ అయిన వక్ఫ్ బిల్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.ఇదిలా ఉండగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 15న విచారణ జరపనుంది. దీనిపై కేంద్రం కేవియట్‌ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దంటూ ఈ పిటిషన్ వేసింది.

## ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026 ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు.

# అవినీతి అధికారుల భరతం పడతారా.....?





**-గత ప్రభుత్వంలో మండల ప్రధాన కేంద్రమైన ఏలేశ్వరం నగర పంచాయతీల్లో జరిగిన అవినీతి తిర్మంగళలను ఒడిసిపట్టారా...**

**-కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన ఇంజనీరింగ్ అధికారిపై చర్యలు చేపట్టండి ప్రభూ ...**

**-నగర పంచాయతీలో తవ్వి కొలది అవినీతి వజ్రాలే ....**



**-చిన్న గా కనబడినఆమ్యామ్యాల్లో మింగడం లో నోరు గోంతూ కూడా సరిపోదట ...?**

**-దోచుకున్న డబ్బుని తిరిగి కక్కించే ప్రభుత్వం కాదా...ఈ కూటమి ప్రభుత్వం...**

**-ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసేదే కూటమి ప్రభుత్వమా...?**

**-అవినీతిపరుల వేట ఎప్పుడు మొదలు పెడతారు...?**

**-ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం**


**-నేడు కాకినాడలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక...**

**-కాకినాడ జిల్లాలో ఉన్న అధికారులు ప్రజాప్రతిథులు దృష్టికి ఏలేశ్వరం పట్టణ సమస్యలను తోరణముగా కట్టి ప్రజాప్రతినిధులకు హారముగా వేస్తున్న పట్టణ ప్రజలు..**

**ప్రజాభూమి ఉభయ గోదావరి జిల్లాల ప్రతినిధి**

కాకినాడ జిల్లా మండల కేంద్రమైన ఏలేశ్వరం నగర పంచాయతీలో గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో క్రింది స్థాయి నుండి పై స్థాయి అధికారి వరకు అలాగే ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు చేసిన దోపిడీ దౌర్జన్యాలపై ప్రజలు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కాకినాడలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నాయకులు, కార్యకర్తలు జిల్లా అధికారుల నేపథ్యంలో బుధవారం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏలేశ్వరం నగర పంచాయతీలో జరిగిన అంతులేని అవినీతిని , అవినీతికి పాలిపడ్డ అధికారి,

మిగతా 2లో



ప్రజాభూమి

## స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకోని వాళ్లు ఇప్పుడు పటేల్ వారసులమని చెప్పుకుంటున్నారు: ఖర్గే

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- స్వాతంత్ర్య సమరంలో ఏమాత్రం పాలుపంచుకోని వారు ఇప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసులమని చెప్పుకుంటున్నారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ఆరెస్సెస్ సిద్ధాంతాలు పటేల్ భావజాలానికి వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశం కోసమే పని చేస్తోందని, అలాంటి పార్టీకి దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ చేయని వారు ఇప్పుడు తమ పార్టీని అంతం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పటేల్, నెహ్రూ కలిసి దేశం కోసం పనిచేశారని ఖర్గే అన్నారు. వారి మధ్య మంచి సంబంధాలు ఉండేవని, నెహ్రూ అన్ని విషయాలపైనా పటేల్ సలహాలు తీసుకునేవారని అన్నారు. సలహాల కోసం స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారని, పటేల్ సౌలభ్యం కోసం సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారని తెలిపారు. అలాంటి గొప్ప నాయకులపై బీజేపీ, ఆరెస్సెస్ దుష్ప్రచారం చేస్తున్నాయని ఖర్గే మండిపడ్డారు.

# అవినీతి అధికారుల భరతం పడతారా...?

మొదటిపేజీ తరువాయి

అధికారులకు గురించి చెబుదాం రండి అంటూ ప్రజలు చైతన్య పరిచేందుకు నడుం బిగిస్తున్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ ఆధ్వర్యంలో గత ప్రభుత్వ హయాంలో అవినీతి ఎలుకలు పట్టణంలో పలు ప్రాంతాలను గుల్లగుల్ల చేసి ఆహారంగా మింగేసాయి. జగనన్న కాలనీల పేరుతో ఎందుకు పనికిరాని భూములను ఎకరం 3 లక్షల నుండి 5 లక్షలు లేదా పది లక్షలు లోపల ఉండే భూములను ఆయా పంచాయతీలకు చెందిన నాయకులు అధికారులు అప్పటి రెవెన్యూ అధికారులు కూడబల్కొని 30 లక్షల నుండి 45 లక్షల వరకు ఎకరం ఒక్కంటికి విలువలు కట్టించి కోట్లాది రూపాయలు ప్రభుత్వ సొమ్ము అడ్డంగా మింగేశారు. ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన రెండు జగనన్న కాలనీలలో అదే పరిస్థితి కాగా ఎర్రవరం లింగంపర్తి భద్రవరం పేరవరం తిరుమాలి మర్రి వీడు వంటి పంచాయితీలలో ఈ మాదిరిగా దోపిడీ జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చేందుకు కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాక నగర పంచాయతీలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవహారం పరిశీలిస్తే అవ్వ అని అనక మానరు. నగర పంచాయతీ ఏఈ చైర్మన్ తో పాటు పాలకమండలి ఇందుకు బాధ్యత వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటి నగర పంచాయతీ ఇంచార్జ్ కమిషనర్ గా వ్యవహరించిన మేనేజర్ ఏ ఈ,టి.పి.ఆర్.ఓ లు కూడా ఇందుకు బాధ్యత వహించాలి. మెయిన్ రోడ్ కి ఇరువైపులా ఉండే షాపులను విధ్వంసం చేసి కళావిహీనముగా తయారుచేసిన ఆనాటి పాలకమండలి నగర పంచాయతీ చైర్పర్సన్ నగర పంచాయతీ ఏఈ కమిషనర్ తాసిల్దార్ ఆర్ అండ్ బి ఏఈ చిన్న నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఇందుకు బాధ్యత వహించవలసిన అవసరం ఉంది. డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఇంజనీరింగ్ అధికారులు క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిగ్గు తేర్చాలి. అసంపూర్ణంగా నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థను మెయిన్ రోడ్డుకు అడుగు ఎత్తు తో నిర్మించిన డ్రైనేజీ గోడలను, డ్రైనేజీ క్రింది భాగాన కాంక్రీట్ వేయవలసిన కాంట్రాక్టర్ అధికారులతో కుమ్మకై కళ్ళు మూసుకొని పాలు తాగిన అధికారులు తీరు ప్రశ్నించాలి. ప్రజలకు జవాబు దారి గా ఉండవలసిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబు చెప్పాల్సిందే. కోట్లాది రూపాయల వ్యయం తో నిర్మించిన ఈ డ్రైనేజీ వ్యవస్థ ఎవరికీ ఉపయోగపడుతుందో పాలక మండలి ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రజలకు వివరించాలని ప్రశ్నిస్తున్నారు. అంతేకాక నగర పంచాయతీలో 40 లక్షల బియ్యంతో గత ప్రభుత్వం అప్పన్నపాలెం ఏలేశ్వరం మధ్యలో ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయ అభివృద్ధి నిమిత్తం ఏలేరు నది ఒడ్డున నిర్మించిన వివిధ నిర్మాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు తక్షణం పరిశీలించ వలసిన అవసరం ఉంది. అలాగే పట్టణము నుండి ఏలేరు నదిలో ప్రవేశించే మురికి కాలువ వ్యవస్థను పంచాయతీరాజ్ అధికారులు గాని జిల్లా కలెక్టర్ గారి స్వయంగా పరిశీలిస్తే ఎంత అవినీతి జరిగిందో వారే తేటతేళ్ళం చేయగలరు. కాకినాడ జిల్లాలో కేవలం రెండు రెవెన్యూ డివిజన్లు మాత్రమే ఉన్నాయి. ఈ రెండు రెవెన్యూ డివిజన్లో జిల్లా ఉన్నతాధికారులు వారానికి ఒక్కసారైనా ఆయా ప్రాంతాలకు వెళ్లి అన్ని ప్రభుత్వ అభివృద్ధి పనులను పరిశీలిస్తే అవినీతి అధికారుల భరతం పట్టొచ్చు. ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన అప్పన్నపాలెం లో వేసిన సిమెంటు రోడ్డు ని పరిశీలిస్తే అక్రమార్కుల కు ఎంత అండ గా ఇంజనీరింగ్ అధికారులు నిలిచారన్న విషయం అర్థమవు తుంది. అలాగే ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం కూడా అస్తవ్యస్తంగా చేపట్టారు. ఇటీవల శివరాత్రి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కేటాయించిన ఆరు లక్షల రూపాయల గ్రాంటు ఏ విధంగా ఐసు ముక్కలా కదిలిపోయిందో కూడా ఇంజనీరింగ్ అధికారులు లెక్క చెప్పాలి. అంతేకాక పట్టణంలో వీధిలైట్ల వ్యవహారంలో అంతుచిక్కని అవినీతి జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువైపోయాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కూడా అప్పటి నాయకులు కూటమిలో చేరటం తో ఆ నాయకులిన్ని ప్రశ్నించే ధైర్యం కూటమి ప్రభుత్వం చేస్తుందా అని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏలేశ్వరం పట్టణంలో 20 వార్డులు ఉండగా వైసీపీ పార్టీకి అత్యధిక వార్డులు సాధించుకొని చైర్మన్ పదవిని ఉప చైర్మన్ పదవులను సాధించుకున్న వైసిపి పార్టీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పార్టీ మైనార్టీలో పడి పోవడంతో ప్రజల ఆసల పై నీరు గార్చేసినట్లే నని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నగర పంచాయతీ లో పాలకమండలి ఏ ఎండకు కి ఆ గొడుగు అన్న చందనా అలాగే మీది తెనాలే మాది తెనాలి అంటూ వ్యవహరిస్తున్న అధికారులు తీరని పరిశీలస్తే తేట తెల్లం అవుతూ ఆ పరిస్థితి కి ఎవరికైనా నవ్వొస్తుంది. అయ్యా జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసిన నారా లోకేష్ బాబు గారు అలాగే రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ కి చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు స్వయంగా రంగంలోకి దిగితే ఈ నగర పంచాయతీలో జరిగిన అవినీతి త్రిమంగళాల భరతం పట్టొచ్చు. అయినా మీకు అంత సీన్ ఉంటుందా అని ప్రజలు వ్యాఖ్యానాలు సంధిస్తున్నారు. మంచినీటి కుళాయిలకు ఈ పట్టణంలో ఎక్కడ టాప్లు ఉండవు. అంతే కాదండోయ్ పాలకమండలి సభ్యులు ఎక్కడ ఉంటారు ఆ ప్రాంతంలోనే పరిశుద్ధ లోపం లేకుండా పారిశుద్ధ్య అధికారులు పనులు చేయిస్తుంటారు. మురికి కాలంలో మురికి తీరు ప్రజారోగ్యానికి భరోసా లేదనిపిస్తుంది. ప్రజలకు అవసరమైన చోట్ల లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టవలసి ఉండగా ప్రజాప్రతినిధులు ఎక్కడుంటే అక్కడే లక్షల రూపాయల వ్యయంతో వీధి రోడ్లు వేస్తారు వీధిలైట్లు వెలిగిస్తారు. ఈ పట్టణంలో ఉన్న వీధిలైట్లు 365 రోజులు రాత్రి పగలు అనే తేడా లేకుండా వెలుగుతూనే ఉంటాయి వీటిని ఉదయం ఆరుపేవాడు లేదు రాత్రికి వేసేవాడు లేదు. ప్రజల ఎక్కువగా ఉండే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా వార్డు కౌన్సిలర్లు ఎక్కడ ఉంటే అక్కడే వెలుగు పారిశుద్ధ్యం నిధులు కేటాయింపు ఒకటేటి అన్ని కూడా వారికే. వారికి ఓట్లు వేసిన ప్రజలను మాత్రం సౌకర్యం కల్పించడానికి వీలు లేదు. ఇదండీ ఏలేశ్వరం నగర పంచాయతీ బాగోతం. అప్పన పాలెం ఏలేశ్వరం మధ్య ఉన్న వారధి నాలుగు సంవత్సరాల క్రితమే ఏలేరు మిగులు జలాలు విడుదలతో కుప్పకూలగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే నా అని ప్రశ్నిస్తున్నారు ప్రజలు. ఈ వారిధి కూలిపోయి ఆవలి వైపు ఉన్న ప్రజలు సుమారు 50 గ్రామాలు ఇక్కట్లు పడుతున్న విద్యార్థులు విద్యాభ్యాసానికి నగర పంచాయతీ కి రావాల్సి ఉన్న ఏమాత్రం ప్రజాప్రతినిధులు దృష్టిసారించక పోవడం విడ్డూరం . ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారానైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలకు అండగా నిలిచి సౌకర్యాలు ఏర్పాటులో కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# రాష్ట్రంలో పూర్తిగా కొరవడిన శాంతి భద్రతలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా వైయస్ జగన్ మాట్లాడుతూ"ప్రతి ఒక్కరూ ఆలోచించాలి: ఈరోజు రాప్తాడులో జరిగిన ఘటన కు సంబంధించి ఈ ఇంటికి వచ్చి ఈ నియోజకవర్గంలో ఎందుకు ఈ ఘటన జరిగింది? ఎందుకు రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొంది అన్నది ప్రతి ఒక్కరూ వాళ్ల గుండెలపై చేతులు వేసుకొని ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

ఇక్కడే లింగమయ్య భార్య ఉంది. తన భర్తను కోల్పోయిన బాధలో ఉంది. గత నెలలో రాష్ట్రంలో 57 చోట్ల ఉప ఎన్నికలు జరగాల్సి ఉండగా, 7చోట్ల చంద్రబాబుకు సానుకూల పరిస్థితి లేదు. మిగిలిన వాటిలో ఏకంగా 39 చోట్ల వైయస్సార్‌సీపీ గెలిచింది. వాటిలో చంద్రబాబుకు బలం లేదు. గెల్చిన వారంతా వైయస్సార్‌సీపీ సభ్యులే. ఫ్యాన్ గుర్తు గెల్చిన చోట చంద్రబాబుకు బలం లేదని తెలిసీ కూడా హింసను ప్రోత్సహిస్తూ, పోలీసులను తన వద్ద ఉన్న వాచ్‌మెన్ల కంటే హీనంగా వాడుకుంటున్నాడు. ఒక చోట ఎంపీపీ పదవి పోతే ఏమవుతుంది? ఉప సర్పంచ్ పదవి లేకపోతే ఏమవుతుంది చంద్రబాబు?. తాను అధికారంలో ఉన్నాడు కాబట్టి, సంఖ్యాబలం లేకపోయినా ముఖ్యమంత్రిని అన్న అహంకారంతో లా అండ్ ఆర్డర్‌ను పూర్తిగా ధ్వంసం చేశాడు.రామగిరి మండలంలో ఏం జరిగింది?: ఇదే రామగిరి మండలంలో ఎంపీపీ ఎన్నికకు సంబంధించి 10 మందికి గాను 9 మంది వైయస్ఆర్‌సీపీ ఎంపీటీసీలు గెలిచారు. ఇక్కడ ఎంపీపీ స్థానానికి నోటిఫికేషన్ వస్తే ఏ పార్టీకి ఎంపీపీ పదవి వస్తుంది? అయినా కూడా ఎందుకు ఇక్కడ చంద్రబాబు స్థానిక ప్రజాప్రతినిధులను రెచ్చగొట్టి చివరకు వైయస్సార్‌సీపీ సభ్యులను ప్రలోభపెట్టారు? వీళ్లంతా కోర్టుకు వెళ్లి తమకు ప్రాణ హాని ఉందని నోటీసులు తెచ్చుకున్నారు?. కోర్టు ఆదేశాలతో 8 మంది ఎంపీటీసీలను తీసుకువస్తుంటే మధ్యలో పోలీసుల రక్షణలో ఓటు వేయాల్సి ఉండగా, రామగిరి ఎస్ఐ సుధాకర్ వీళ్ల కాన్వాయ్‌లోకి వచ్చి ఆయన ఫోన్ నుంచి ఎమ్మెల్యేతో వీడియో కాల్ చేయించి మాట్లాడించారు. భారతమ్మ అనే ఎంపీటీసీ సభ్యురాలి అమ్మానాన్నను వీడియోకాల్‌లో చూపించి బెదిరించారు. ఆమె కన్నీరుమున్నీరుగా ఏడ్చింది. ఒక ఎస్ఐ చేసే పనేనా ఇది?.ప్రలోభాలకు లొంగకపోవడంతో, ఇక ఎన్నిక జరగకుండా కోరం లేదంటూ వాయిదా వేయించారు. ఇదే ఎస్ఐ ఎంపీటీసీలను ఒక్క నియోజకవర్గం పెనుకొండకు తీసుకెళ్లి బైండోవర్ చేశారు. అక్కడికి మా నాయకులు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, ఉషాశ్రీ చరణ్ వెళ్తే వీరిద్దరిపై కేసులు నమోదు చేశారు. అసలు వాళ్లు చేసిన తప్పేంటి? మా పార్టీకి చెందిన ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తుంటే అడ్డుకోవడం తప్పా? అందుకు వారిపై కేసులు పెడతారా?.లింగమయ్య దారుణహత్య: ఇన్ని చేసినా టీడీపీ గెలువదు కాబట్టి మండలంలో భయాందోళనకు గురి చేసేందుకు గత నెల 27, 28 తేదీల్లో జయచంద్రారెడ్డి ఇంటిపై దాడి చేశారు. కురుబ లింగమయ్య ఆ దాడిని అడ్డుకున్నారు. ఎంపీటీసీలను భయాందోళనకు గురి చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదు. 28వ తేదీ లింగమయ్య కొడుకుతో కలిసి బైక్‌పై వెళ్తుంటే దాడి చేశారు. కర్రలు, రాళ్లు, మచ్చు కత్తి తీసుకెళ్లి లింగమయ్యపై దాడి చేశారు. ఆ దాడిలో లింగమయ్య తల పగిలిపోయింది. ఈ సందర్భంగా ఏకంగా బేస్‌బాల్ బ్యాట్ విరిగిందంటే, ఏ స్థాయిలో హింసించారనేది అర్థం చేసుకోవచ్చు.ఇవన్నీ చేయకపోవడం న్యాయమా? ధర్మమేనా?: అయ్యా చంద్రబాబు మీరు చేస్తున్నది న్యాయమేనా? ధర్మమేనా? ఈరోజు రాష్ట్రం బీహార్ కంటే దారుణంగా తయారవుతోంది. సిగ్గు లేకుండా అరాచకాలు చేస్తున్నారు. లింగమయ్య హత్య కేసులో పోలీసులు కేవలం ఇద్దరిపై మాత్రమే కేసు పెట్టారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించిన రమేష్‌నాయుడిపై ఎందుకు కేసు పెట్టలేదు? వారంతా ఎమ్మెల్యే బంధువులు కాబట్టి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెచ్చగొట్టిన వ్యక్తులను ఎందుకు కేసుల నుంచి తప్పించారు? ఈ హత్యను ప్రోత్సహించిన ఎమ్మెల్యే, ఆమె కుమారుడిపై ఎందుకు కేసు పెట్టలేదు?.ఫిర్యాదు చేసినా కూడా పోలీసులు ఎందుకు పట్టించుకోలేదు? ఎస్ఐ సుధాకర్ వీడియో కాల్స్‌తో ప్రతి ఎంపీటీసీని ప్రలోభపెట్టారు. ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆయన ఫోన్ రికార్డులు ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు.

లింగమయ్య కొడుకుపై కూడా దాడి చేశారు. లింగమయ్య కొడుకు ఫిర్యాదు తీసుకోకుండా, లింగమయ్య భార్యకు చదువు రాదని ఆమెతో వేలిముద్రలు తీసుకున్నారు. పోలీసులు రాసుకున్న పేపర్‌పై భయపెట్టి వేలిముద్రలు బలవంతంగా వేయించుకున్నారు. కొడుకు స్టేట్‌మెంట్ తీసుకోలేదు.హత్య కేసునూ వక్రీకరించే ప్రయత్నం:

లింగమయ్యను చంపాలనే ఉద్దేశంతోనే బేస్‌బాల్ బ్యాట్‌తో దాడి చేశారు. పోలీసులు నమోదు చేసిన ఫిర్యాదులో బేస్‌బాల్ బ్యాట్ ఉందని రాయలేదు. చిన్న చిన్న కర్రలతో దాడి చేసినట్లు వక్రీకరించారు. పోలీసులు విచారించిన 8 మందిలో ఐదుగురు మాత్రమే లింగమయ్య కుటుంబీకులు. మిగిలిన ముగ్గురు టీడీపీకి చెందిన వారిని విచారించారు. పోలీసు వ్యవస్థ ఏ స్థాయికి దిగజారిపోయిందో ఇంత కంటే వేరే చెప్పాల్సిన అవసరం లేదు. ఇంతకన్నా దారుణ పోలీసు వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా ఉండదు.యథేచ్ఛగా దౌర్జన్యాలు. దాడులు:రామగిరిలో జరిగిన విషయమైనా, రాష్ట్రవ్యాప్తంగా వీళ్లు చేస్తున్న అన్యాయాలు అన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారు. తిరుపతి, రామకుప్పంలో కూడా దౌర్జన్యంతో ఉప ఎన్నికలు నిర్వహించారు. అత్తిలిలో కూడా ఇలాగే దౌర్జన్యం చేశారు. విశాఖలో కూడా ఇప్పుడు ఏం జరుగుతోంది. 98 మంది సభ్యుల్లో 59 మంది వైయస్ఆర్‌సీపీ గుర్తుపై గెలిచారు. అక్కడ కూడా భయపెట్టే కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రంలో హత్యా రాజకీయాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయంటే.. ఈనెల 6న ఆళ్లగడ్డలోని సిరివెళ్లలో ప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం చేశారు. దేవాలయంలో పూజలు చేస్తుండగా దాడి చేశారు. ఇదే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రతాప్‌రెడ్డి అన్నను చంపించారు. మా ప్రభుత్వంలో ప్రతాప్‌రెడ్డికి గన్‌మెన్ సౌకర్యం కల్పిస్తే.. మళ్లీ చంద్రబాబు వచ్చాక గన్‌మెన్‌ను తొలగించారు.

మహానందిలో పసుపులేటి సుబ్బరాయుడిని చంపారు. నంద్యాల హెడ్ క్వార్టర్‌కు కూతవేటు దూరంలో మర్డర్ జరిగినా పోలీసులు స్పందించ లేదు. గత ఏడాది జూలై 23న పెద్దకూరపాడులో సాంబిరెడ్డిని ఇనుపరాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆయన ఇప్పటికీ కోలుకోలేదు. పల్నాడు జిల్లా వినుకొండలో రషీద్ అనే యువకుడిని దారుణంగా నరికి చంపారు. వాటన్నింటిపై మేము ఢిల్లీలో ధర్నా చేశాం.తప్పుడు కేసులతో వేధింపులు:పోసాని కృష్ణమురళి నంది అవార్డు తీసుకోలేదు. కుల వివక్ష పాటిస్తున్నారని 2017లో స్టేట్‌మెంట్ ఇస్తే, ఇప్పుడు ఆయన్ను అరెస్టు చేసి నెల రోజుల పాటు జైల్లో పెట్టించారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై తప్పుడు కేసులు పెట్టి 105 రోజులు జైల్లో పెట్టారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి 55 రోజులు జైల్లో పెట్టారు. వీటన్నింటిలో పోలీసులు క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ టీడీపీ ఆఫీస్ దాడి ఘటనలో లేకపోయినా, ఆయన్ను కేసులో ఇరికించి ఇబ్బంది పెడుతున్నారు. ఇలా రాష్ట్రం మొత్తం మీద రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారు.ఆరోజు త్వరలోనే వస్తుంది: అయ్య చంద్రబాబు.. పజల్లో మంచి కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోండి. సూపర్ సిక్స్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రశ్నిస్తున్న ప్రజలను దయా దాక్షిణం లేకుండా పోలీసులను ఉపయోగించుకుంటూ, ఎమ్మెల్యేలను ఉసిగొల్పుతూ రాష్ట్రవ్యాప్తంగా మీ దౌర్జన్యకాండ కొనసాగిస్తున్నారు. వీటన్నింటికీ తగిన బుద్ధి చెప్పే పరిస్థితి త్వరలోనే వస్తుంది. పోలీసులూ.. ప్రవర్తన మార్చుకొండి: ఇదే చంద్రబాబు, పోలీసులకు చెబుతున్నాను. చంద్రబాబు మెప్పు కోసం వాళ్ల టోపీలపై ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టకుండా చంద్రబాబు చెప్పినట్లు చేస్తే.. అలాంటి పోలీసుల బట్టలు ఊడదీసి ప్రజల ముందు దోషులుగా నిలబెడుతాం. మీ ఉద్యోగాలు ఊడగొడతాం. ప్రతి పోలీసు అధికారి మీ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోండి. మీరు చేసిన ప్రతి పనికీ కూడా వడ్డీతో సహ చెల్లిస్తాం. అలాగే మిమ్మల్ని తప్పకుండా ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని వైయస్ జగన్ హెచ్చరించారు

# పీ4ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి

జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు' కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్య మంత్రి అధికారులకు సూచించారు. 5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం : ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుం బాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూ ర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు

# అగ్నిప్రమాదం వల్ల మార్క్‌శంకర్ ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది: పవన్ కళ్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదంలో తన చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు పేర్కొన్నారు. తాను అరకు పర్యటనలో ఉండగా మార్క్ శంకర్‌కు గాయాలైనట్లు ఫోన్ వచ్చిందన్నారు.సమ్మర్ క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగి తన కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయని పవన్ పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరిందన్నారు. సుమారు 30 మంది చిన్నారులు సమ్మర్ క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగిందని చెప్పారు. అగ్నిప్రమాదం చిన్నదే అనుకున్నామని కానీ తర్వాత దాని తీవ్రత తెలిసిందని పేర్కొన్నారు. తన పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరమని తెలిపారు.రాత్రి 9:30 గంటలకు సింగపూర్ బయల్దేరుతానని పవన్ పేర్కొన్నారు. పొగ పీల్చడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని అన్నారు. ఈ ఘటన తెలుసుకొని అవసరమైన సహాయం చేసేందుకు చాలా మంది ముందుకొచ్చారని చెప్పారు. ఈ సమయంలో తనకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన కుమారుడి ఆరోగ్యంపై ఆరా తీసిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి లోకేశ్, మాజీ సీఎం జగన్‌తో పాటు స్పందించిన అందరికీ కృతజ్ఞతలని పవన్ తెలియజేశారు.

# పలాస ప్రజలకు లక్కీ డ్రా పేరుతో టోపీ

ప్రజాభూమి పలాస:

నాకెందుకు లే నాలుగు వేలు కడితే చాలు స్కూటీ వస్తుంది ఎవరు పోతే నాకేమిటి అనే స్వార్థ బుద్ధితో మన ఆలోచనలు చేయడంతో ఇటువంటి మోసగాళ్లు పుట్టగొడుగుల్లా రోజు ఒక పేరు పెట్టుకుని వస్తూనే ఉంటారు వంద సభ్యులు నెలకు 4000 రూపాయలు 36 నెలలు మీ అదృష్టాన్ని మీరే పరిరక్షించుకోండి అంటూ మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేస్తూ సొమ్ము కట్టించుకుంటున్నారు పలాస కేంద్రంగా ఎందరో ఇటువంటి సంస్థలు నడిపి ప్రజల దగ్గర కోట్లాది రూపాయల దోపిడీ చేసి నగరం వదిలి ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఇటువంటి కథనాలు పలాస ప్రజలకు కొత్తేమీ కాదు కానీ ఈ ముగ్గురు గతంలో పలు రకాల సంస్థలు పనిచేయడం వల్ల వీరికి వేల మందితో పరిచయాలు ఏర్పడ్డాయి దీనిని ఉపయోగించుకొని ఈజీగా డబ్బు సంపాదించాలని ఇటువంటి చౌకబారు స్కాములు పేరుతో ప్రజలను మధ్యపెట్టి డబ్బు దోచుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు దీనిపై పోలీస్ ఇంటలిజెన్స్ పలాస పరిధిలో ఎలా పనిచేస్తున్నాయో అర్థం కావడం లేదు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇటువంటి వారు ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడం బోర్డులు తిప్పడం కొత్త ఏమి కాదు పలాసలో



ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి ఎందరో మోసగాళ్లు వచ్చి ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు ప్రజలు కూడా మోసపోతూనే ఉంటారు ఈ సంస్థకు ఎటువంటి గుర్తింపు లేదు కానీ వీరు ఆలోచనలు ఒక మీడియా ప్రతినిధితో సంభాషణలు ఎలా ఉన్నాయంటే ఎంతమంది పెద్దలకే తప్ప లేదు నాకేంటి నా వెనుక పెద్ద పెద్ద తలకాయలే ఉన్నాయి పర్వాలేదు మీకు ఎలా నచ్చితే అలా రాసుకోండి నాకేమీ పర్వాలేదు నాకేమీ కాదు నాకు అందరితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి ఎలా చూసుకోవాలి అలాగే చూసుకుంటాను అంటూ కవాకులు చావాకులు పలుకుతున్నారు వాళ్ళు చేస్తున్నది చట్టం నేరం అయినా బయటికి తగలబాలు పలుకుతున్నారు వీటికి కూడా బెట్టింగ్ యాప్స్ వలె ప్రమోషన్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు

## పలాస సూది కొండపై గ్రావెల్ తవ్వకాలు ఆపాలంటూ వినతి పత్రం

ప్రజా భూమి పలాస:



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల సూది కొండపై గ్రావెల్ తవ్వకాలు నిలుపుదల చేయాలంటూ మంగళవారం జరిగిన అత్యవసర మున్సిపల్ సమావేశంలో చైర్మన్ బల్ల గిరిబాబుకు 19వ వార్డు కౌన్సిలర్ సిస్టు బృందావతి వినతిపత్రం సమర్పించారు ప్రజలను సంప్రదించకుండా తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపించారు గతంలో అక్రమ తవ్వకాలు జరుగుతున్న సమయంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆపారని మళ్ళీ తవ్వకాలు జరుపుతున్నారు అనిఅన్నారు

# సింహ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణుల అభయం







ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం రాత్రి 7 గంటలకు శ్రీ సీతారామలక్ష్మణులు సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చార కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.శ్రీవారి దశావతారాల్లో నాలుగవది నరసింహ అవతారం కావడం సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. యోగశాస్త్రంలో సింహం బలానికి(వహనశక్తి), వేగానికి(శీఘ్రగమన శక్తి) ఆదర్శంగా భావిస్తారు. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు అని వాహనసేవలో అంతరార్థం. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎన్ సి డి సి డి 100% సర్వే పూర్తి చేయాలి.

## జిల్లా మలేరియా అధికారి మనోరమ

ప్రజా భూమి ముద్దనూరు



ఎన్ సి డి సి డి సర్వే నూరు శాతం సర్వే పూర్తి చేయాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ, డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక సనికి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ముద్దనూరు 1,ముద్దనూరు 2,శెట్టి వారిపల్లి, కొర్ర పాడు విలేజ్ హెల్త్ సెంటర్స్ సర్వే లో వెనుక పడటానికి కారణం ఏమి అని వైద్యాధి కారి ని అడిగి తెలుసు కున్నారు. వెంటనే ఈ సెంటర్స్ లో %చీజణ, జణ% సర్వే ను వేగం పెంచాలని సూపర్ వైజర్ సిబ్బంది ని ఆదేశించారు. తర్వాత రికార్డ్స్, రిపోర్ట్స్ ను పరిశీలించారు. ల్యాబ్ రిపోర్ట్స్, రికార్డ్స్ పరిశీలించారు.ప్యాసీవ్, యాక్టివ్ స్లైడ్స్ ను తనిఖీ చేశారు. తదుపరి. కొర్రపాడు విలేజ్ హెల్త్ క్లినిక్ ను తనిఖీ చేసి. సర్వే ను వేగవంతం చేయాలని అక్కడ పని చేస్తున్న. ఏ యన్ యం ను, సి హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్షుమయ్య, హెల్త్ సూపర్ వైజర్ శోభా కుమారి పాల్గొన్నారు.

# ఫేజ్ 1బిలో ముంపుకు గురి అవుతున్న నిర్వాసితులతో అభిప్రాయ సేకరణ సమావేశం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఫేజ్ 1బి లో పోలవరం ముంపుకు గురి అవుతున్న గ్రామాల యొక్క ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు పీసా కమిటీ సభ్యులతో చింతూరు ఐటిడిఏ సమావేశ మందిరం వద్ద, గ్రామాల వారిగా భూమికి భూమి మరియు అర్ & ఆర్ కాలనీ ల కొరకు భూమి వంటి అంశాల గురించి గ్రామాల వారిగా గురువారం పదోవ తారీకున ప్రజా అభిప్రాయ సేకరణ కోసం, ఐటిడిఏ చింతూరు సమావేశ మందిరంలో ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు ఇంటరాక్ట్ అవటం జరుగుతుందనీ ఐటిడిఏ పీఓ అపూర్వ భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే 32 గ్రామాలకు గాను 14 గ్రామాలకు ఆర్ &ఆర్ గ్రామ సభలు పూర్తి చేయటం మరియు కొన్ని గ్రామల ప్రజలు భూమి కి భూమి మరియు ఆర్ &ఆర్ కాలనీలకు భూమి గురించి తీర్మానాలు మరియు వారి అభిప్రాయలు ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల యొక్క అభిప్రాయాలు మరియు ప్రజలు ఇక్కడ నుంచి తరలి వెళ్ళిన తరువాత అర్ & ఆర్ కాలనీల నందు వారికి ఎటువంటి జీవనోపాధి మరియు నైపుణ్య శిక్షణ అవకాశాలు కావాలో వంటి అంశాల మీద అభిప్రాయలు సేకరించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. తదుపరి అందరి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ప్రత్యేక కార్యాచరణ రచించి ప్రతిపాదనలను ప్రభుత్వంకి అందించడం జరుగుతుంది అని తెలిపారు.18 సంవత్సరాలు దాటిన యువతి యువకులకు ఎటువంటి వృత్తి నైపుణ్య శిక్షణలు అవసరమో అభిప్రాయాలు సేకరించి వృతి నైపుణ్య విభాగంలో శిక్షణకు ప్రణాళికలు రూపొందిస్తాం అని పేర్కొన్నారు. ఈసమావేశంలో అందరూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు మరియు తహశీల్దార్లు, ఎంపీడీవో లు పాల్గొంటారని పీవో తెలిపారు. ఈక్రింది విధముగా 32 గ్రామాలకు 10వ తేదీన ( గురువారం) షెడ్యూలు ఇవ్వటం జరిగింది.

వి ఆర్ పురం మండలం.

1) సోములగూడెం – 9:00 ఏఎం, numchi 09:15 ఏ ఎం. వరకు. 2) ధర్మ తాళ్ళ గూడెం – 09:15 ఏఎం నుంచి 09:30 ఏ ఎం వరకు. 3) ప్రతిపాక – 09:30 ఏఎం, నుంచి 09:45 ఏ ఎం. వరకు. 4) కన్నయ్యగూడెం – 09:45 ఏఎం, నుంచి 10:00 ఏ ఎం. వరకు. 5) శబరి రాయి గూడెం – 10: 00 ఏఎం, నుంచి 10:15 ఏ ఎం. వరకు. 6) చొప్పలి 10:15 ఏఎం, నుంచి10:30 ఏ ఎం. వరకు. 7) కొప్పలి – 10:30 ఏఎం, నుంచి 10:45 ఏ ఎం. వరకు. 8) అడవి వెంకన్న గూడెం – 10:45 ఏఎం, నుంచి11:00ఏ ఎం. వరకు. 9) రామవరం 11:00 ఏఎం, నుంచి 11:15 ఏ ఎం. వరకు.10) రామవరం పాడు – 11:15 ఏఎం, నుంచి 11:30 ఏ ఎం. వరకు.11) వడ్డి గూడెం – 11:30 ఏఎం, నుంచి 11:45 ఏ ఎం. వరకు. 12) రాజుపేట – 11:45 ఏఎం, నుంచి 12:00 పిఎం వరకు.13) వి అర్ పురం – 12:00 పిఎం నుంచి 12:15 పిఎం వరకు. 14) రాజుపేట కాలనీ – 12:15 పిఎం నుంచి 12:30 పిఎం వరకు.15) గుండు గూడెం – 12:30 పిఎం నుంచి 12: 45 పిఎం వరకు. 16) చింతరేగు పల్లి – 12: 45 పిఎం నుంచి 01:00 పిఎం వరకు. భోజన విరామం 01:00 పిఎం నుంచి 02:00 పిఎం వరకు.

లిలి కూనవరం మండలం

1) పంద్రాజు పల్లి 01:00 పిఎం నుంచి 01:15 పిఎం వరకు. 2) పేదర్కూరు – 01:15 పిఎం నుంచి 01:30పిఎం వరకు. 3) టేకు బాక – 01:30 పిఎం నుంచి 01:45పిఎం వరకు. 4) శబరి కొత్తగూడెం – 01:45 పిఎం నుంచి 02:00పిఎం వరకు. 5) వాల్ఫెర్డ్ పేట – 02:00 పిఎం నుంచి 02:15పిఎం వరకు. 6) కొంద్రాజు పేట – 02:15 పిఎం నుంచి 02:30పిఎం వరకు.

7) కూడలి పాడు – 02:30 పిఎం నుంచి 02:45పిఎం వరకు. 8) టేకుల బోరు – 02:45 పిఎం నుంచి 03:00పిఎం వరకు.9) కూనవరం – 03:00 పిఎం నుంచి 03:15పిఎం వరకు.

చింతూరు మండలం

1) మల్లెతోట 03:15పిఎం నుంచి 03:30పిఎం వరకు. 2) AG కోడేరూ – 03:30పిఎం నుంచి 03: 45 పిఎం వరకు. 3) ఉలుమూరు – 03:45 పిఎం నుంచి 04:00పిఎం వరకు. 4) చుట్టూరు – 04 : 00 పిఎం నుంచి 04:30 పిఎం వరకు. 5) చింతూరు – 04:30 పిఎం నుంచి 04:45 పిఎం వరకు. ఇందు మూలంగా 32 ముంపు గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మరియు పీసా కమిటీ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి గ్రామం నుండి పది మందే రావాలని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు కోరారు. అదే విధంగా ఎటువంటి అవాంతరాలు కలిగించకుండా ఈసమావేశంలో పాల్గొని వారి యొక్క గ్రామ శ్రేయస్సు కోసం వారి గ్రామం తరుపున వారి యొక్క అభిప్రాయలు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారికి మరియు సదరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి తెలుపవచ్చు అని, గమనిక : అందరూ సమయ పాలన పాటించవలసిన కోరుతున్నామనీ పేర్కొన్నారు.

# సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా వ్యూహాత్మక ప్రణాళిక - అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## - భాగస్వామ్య పక్షాలు సమన్వయంతో కృషిచేయాలి - డీసీడీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఐక్యరాజ్య సమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరం గా గుర్తించిన నేపథ్యంలో వ్యూహాత్మక ప్రణాళిక ప్రకారం సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఏడాదంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.

కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం 4వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డీసీడీసీ) సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి అనే ఇతివృత్తంతో ఈ ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందని.. సహకార, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, పశు సంవర్ధక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సామాజిక–ఆర్థిక అసమానతలను రూపుమాపడం తదితర లక్ష్యాల సాధనలో సహకార రంగం పోషిస్తున్న



పాత్ర, సహకార ఉద్యమం ప్రాధాన్యత, సహకార సంఘాల ప్రయోజనాలు తదితరాలను తెలియజెప్పేలా సదస్సులు, ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, కార్యశాలలు నిర్వహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులకు పరపతితో పాటు వివిధ అవసరాలను తీర్చడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) పోషిస్తున్న పాత్రపై హైస్కూల్ స్థాయిలో వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. డీసీఎంఎస్ పాత్రపై జిల్లాస్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతి రంగంలోనూ 15 శాతం నిలకడైన వృద్ధి సాధనలో సహకార సంఘాలు, సహకార సంస్థల పాత్రపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అత్యంత పారదర్శకంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కాగిత రహిత సేవలు అందించే లక్ష్యంతో పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ జరుగుతోందని.. జిల్లాలోని 131 పీఏసీఎస్‌లలో 99 పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ ఇప్పటికే పూర్తయినందున.. మిగిలిన వాటిని రెండు మూడు రోజుల్లో కంప్యూటరీకరించి, వాటిద్వారా కూడా ఆన్‌లైన్ సేవలు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా 1,30,558 మంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల్లో 79.87 శాతం మేర ఈ–కేవైసీ పూర్తయిందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా నడుస్తున్న నాలుగు పెట్రోల్ బంక్‌లు, అయిదు పీఎం భారతీయ జన ఔషధి కేంద్రాల కార్యకలాపాల్లో పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. వీటి అభివృద్ధికి కలెక్టర్ లక్ష్మీశ మార్గనిర్దేశం చేశారు.

సమావేశంలో జిల్లా సహకార అధికారి, డీసీడీసీ సభ్య కన్వీనర్ డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, జెడ్‌పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పౌర సరఫరాల మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, కేడీసీసీబీ లిమిటెడ్ జీఎం రంగబాబు, మిల్క్ యూనియన్ ఏజీఎం సీహెచ్ అన్వేష్, ఎఫ్‌సీఐ ప్రతినిధి రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కురుబలపై వైయస్ జగన్ మొసలి కన్నీరు-రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ

## -అధికారంలో ఉన్న సమయంలో బీసీలను పట్టించుకోని వైకాపా ప్రభుత్వం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కురువ కులస్తులపై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు ఏమాత్రం న్యాయం చేయని జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైయస్ జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో బీసీలు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. హత్య కు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని రాప్తాడుకు వచ్చి వైయస్ జగన్ పరామర్శించడం సరైందేనన్నారు. అయితే గత వైకాపా ప్రభుత్వంలో అదే రాప్తాడు నియోజకవర్గం లో కురుబ అలివేలమ్మ ను వైకాపా కార్యకర్తలు కొప్పు కోసి దాడి చేస్తే ఆ రోజు ఎక్కడికి పోయారు జగన్ రెడ్డి అంటూ ప్రశ్నించారు.

ఇదే జిల్లాలో ఏపీ పాల డైరీ డిప్యూటీ డైరెక్టర్ కురుబ శ్రీనివాసులు పై మీ ఎమ్మెల్యే తో అక్రమ కేసు పెట్టించి అయన చావుకి కారణం మీరు కాదా అంటూ ప్రశ్నించారు. అధికారం ఉంటే ఒకరకంగా, అధికారం కోల్పోతే మరో రకంగా వ్యవహరించడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యగా పరిమళ పేర్కొన్నారు. ఇదే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కురుబల భూములు వైసీపీ వాళ్ళు అక్రమంగా దోచేస్తే ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రస్తుతం కురుబలపై ప్రేమ కనపరచడం సిగ్గుచేటన్నారు.

ఇదే జిల్లాలో తప్పులు చేసిన వైకాపా నాయకులను ప్రశ్నిస్తే ఎం.డి నాగభూషణం అనే సూపరింటెండెంట్ ని ఉద్యోగం లో నుండి బలవంతంగా తొలగించడం మీ ప్రభుత్వం చేసిన తప్పిదం కాదా అన్నారు. గత వైకాపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అనేక మందిపై దాడులు చేసినా పట్టించుకోని జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం ఆయా వర్గాలపై ఎక్కడ లేని ప్రేమ చూపిస్తూ రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురిచేసి ఈ రోజు శవ రాజకీయాలు చేస్తున్నావా జగన్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు ఎక్కడా కూడా ఫ్యాక్షన్ లేకుండా చేయాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయాలి అని నిరంతరం కృషి చేస్తుంటే సహకరించాల్సింది పోయి అడుగడుగునా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయలేని జగన్మోహన్ రెడ్డి ఇక రాష్ట్రానికి ఏం చేస్తారో ప్రజలందరికీ తెలుసునని పరిమళ పేర్కొన్నారు. ఇప్పటికైనా ఏ పార్టీ కి సంబంధించిన కార్యకర్తలు లని హత్య రాజకీయాలు చేయవద్దు అంటూ పిలుపు నివ్వండి, అప్పుడు ప్రజలు నమ్ముతారని హితవు పలికారు. ఇక పోతే పోలీసులను బట్టలు ఊడదీసి నడిరోడ్డుపై నిలబెడతానని అవమాన పరిచే విధంగా మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి అదే పోలీసులు లేకపోతే పాపిరెడ్డి పల్లికి ఎలా వచ్చారో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని దాన్ని జీర్ణించుకోలేక జగన్మోహన్ రెడ్డి ఇలా రెచ్చగొట్టే రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆమె సూచించారు.

# మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని బలోపేతం చేసేందుకే ముఖాముఖి..!

ప్రజాభూమి,చంద్రగిరి:

మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని బలోపేతం చేసేందుకే మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఉద్దేశమని తెదేపా మహిళా నాయకురాలు శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. చంద్రగిరి రెడ్డి వీధిలో మంగళవారం పులివర్తి సుధారెడ్డి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను సుధా రెడ్డి పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. పంచాయతీలలో గల తీరని సమస్యలను నా దృష్టికి తీసుకురండి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రెడ్డి వీధిలోని సమస్యలపై స్పందించిన సుధా రెడ్డి సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లో చేసిన అభివృద్ధిని మీ కళ్ళతో చూశారు, కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షాన, ప్రజా



సమస్యల పైన దృష్టి పెడుతూనే , ప్రజా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను పూర్తిస్థాయిలో వేరుపరిచి ఇవ్వాలి జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి,మొవ్వ:

తడి పొడి చెత్తను పూర్తిస్థాయిలో వేరుపరిచి ఇచ్చే విధంగా ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం ఆయన మొవ్వ మండలంలోని గూడపాడు, పెద్దపూడి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత ఆయన గూడపాడు గ్రామంలో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించే విధానాన్ని స్వయంగా పరిశీలించడంతోపాటు గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చెత్త నిర్వహణను పరిశీలించి సక్రమంగా నిర్వహిస్తున్న పని పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.గూడపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి చెత్తను ఎలా వేరు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. కొంతవరకు చెత్తను బాగానే విభజించి ఇస్తున్నప్పటికీ కొంతమంది రెండూ కలిపే ఇచ్చేస్తున్నారని, తడి పొడి చెత్తను పూర్తిస్థాయిలో వేరుచేసి ఇవ్వాలని ఇంటి యజమానులకు సూచించారు.అనంతరం ఆయన పెద్దపూడి గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి ఆర్ సి సి పైపులతో నూతనంగా నిర్మించిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. పని పట్ల సంతృప్తి



వ్యక్తం చేస్తూ, పనిని ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేసి నిర్వహిస్తున్న ఆ గ్రామ సర్పంచ్ పి రజిని, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి శివరామ కృష్ణ ప్రసాద్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి బహుమతి అందించారు.మొవ్వ మండల అభివృద్ధి అధికారిణి జే విమాదేవి, గూడపాడు గ్రామ సర్పంచ్ టి ఉగాది లక్ష్మి, ఇతర అధికారులు, పారిశుధ్య నిర్వహణ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రాథమిక మరియు ప్రధాన ఉపాధ్యాయులు సమావేశం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా డైట్ నుంచి శ్రీ సామ సుబ్బారావు మండల విద్యావనరుల కేంద్రం,మార్కాపురం నందు ప్రాథమిక /ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకుసమావేశము నిర్వహించడమైనది.ఒంగోలు నందు నిర్వహించిన ఎస్ ఎల్ డి పిశిక్షణ కార్యక్రమంనకు సంబంధించిన శిక్షణ పూర్తి చేసినటువంటి, ప్రధానోపాధ్యాయుల నుండి ట్రైనింగ్ సంబంధించిన ఫీడ్ బ్యాక్ నుప్రశ్నావళిద్వారా సేకరించడమైనది. ఈసమావేశమునకు బి.రామదాస్ నాయక్ ఎంఈఓ. 1.కె.శర్వాణి ఎంఈఓ 2 ప్రధానోపాధ్యాయులు హాజరైనారు



# ధరలు తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాభూమి, వేలేరుపాడు



పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళ వారం భూదేవిపేట గ్రామంలో ధర్నా చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ మునీర్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు ధరలు పెంచటం వలన పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచటం వలన అన్ని నిత్యవసరాలు కూడా ధరలు పెరుగుతాయన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని లేకుంటే మరిన్ని పోరాటాలు ప్రభుత్వం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, నాయకులు మడివి కామయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, సోడే కన్నరావు, కారం ముత్యాల రావు కట్టి రాంబాబు కరక ముత్యాలు సోడే మారయ్య సరియం నాగులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల విషయంలో పునరాలోచించాలి అర్హులందరికీ న్యాయం జరగాలి: ప్రజా పందా!

ప్రజాభూమి, వేలేరుపాడు




రాష్ట్రానికి జీవనాడి అయినా పోలవరం విషయంలో సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మారే ప్రజల విషయంలో ప్రభుత్వాలు పునరాలసించి సంపూర్ణ న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని, 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్క యువతి యువకులను అర్హులుగా గుర్తించి, ప్యాకేజీ వర్తింపజేయాలని, వేలేరుపాడు మండలం మొత్తం యూనిట్ గా తీసుకొని పరిహారం ఇవ్వాలని, తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ,వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, కట్టం వీరస్వామిలు మాట్లాడారు. మేడేపల్లి సర్పంచ్ కట్టం రాంబాబు ,నార్లవరం సర్పంచ్ మడివి రంగమ్మ, తిరునాపురం సర్పంచ్ సోడే విజయ, నాల్లవరం ఎంపీటీసీ కట్టం రత్తమ్మ, మేడేపల్లి ఎంపీటీసీ తగరం తమ్మయ్య, డివిజన్ నాయకులు కారం సత్యవతి, కారం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పుత్రుడు ఆరోగ్యంగా తిరిగి రావాలంటు పూజలు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



సింగపూర్ లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యంగా తిరిగి రావాలంటు పోలవరం శాసనసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శ్రీశ్రీశ్రీ మద్ది ఆంజనేయస్వామి వారికి- జంగారెడ్డిగూడెంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. వియన వెంట పార్టీ అభిమానులు, జనసేన కార్యకర్తలు, మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.

# వంట గ్యాస్ ధర పెంపుపై సిపిఎం పార్టీ కన్నెర్ర

ప్రజాభూమి, బుట్టాయగూడెం



గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల ఎల్ పి జి సిలిండర్ పై రూ. 50 మేరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సిపిఎం పార్టీ కన్నెర్ర చేసింది. ఈ మేరకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం, ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలుమొడియం నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లకు ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.50 పెంచటం దారుణమన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజలు కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యావసరమైన గ్యాస్ ధర పెంచడం ప్రజలు నెత్తిన మోయలేని భారం వేయడం వంటిదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుందన్నారు. అందువల్ల పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లా డుతూ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ ప్రకటించిన పిఎంయువై లబ్ధిదారులకు సిలిండర్ పై ధరరూ. 500 నుంచిరూ550 పెరుగుతుందని అన్నారు. ఇతర వినియోగదారులకు ఇదిరూ803గా నుంచిరూ853కు పెరుగుతుంది" అన్నారు. ఈ పెరిగిన ధరలు రాష్ట్రాలు బట్టి మారుతాయి అని అన్నారు ప్రజల మీద ఈ అధిక భారాలను తగ్గించేలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చంద్రు బుల్లమ్మ. సోయం శ్రీనివాసు, మడకపాటి అనూష, మరియమ్మ. పంతులమ్మ. కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# రేఖపల్లి పిహెచ్సి లో ఆశ డే

ప్రజభూమి,వి.ఆర్.పురం.



రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం లో మంగళవారం డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే ఆశ డే రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆశలు వారు చేసిన పని గురించి ఈ ఆశ లాగిన్స్, హెచ్బిఎన్సి హెచ్బివైసి పిఎంఎంవై టీబీ, మలేరియా మొదటి రౌండ్ దోమల మందు పిచికారి గురించి, ఎన్ సి డి సి డి వడదెబ్బ వంటి వాటి గురించి వివరించారు. మీటింగ్ అయినా తరువాత వారికి మందులు ఇచ్చి పంపించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్, హెచ్ వి, ఏ ఎన్ ఎం లు, హెచ్ ఏ లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశలు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని వడ్డీగూడెం పంచాయతీ బీసీ కాలనీ గ్రామానికి చెందిన గోపి సుబ్రమణ్యం అనే యువకుడు సోమవారం నుంచి కనబడటం లేదని, ఆచూకీ తెలిసిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని ఆ యువకుడి తల్లి తండ్రులు కోరుతున్నారు. సోమవారం రోజున ఇంట్లో చెప్పకుండా వెళ్లి పోయాడని, చుట్టూ ప్రక్కల గ్రామాల్లో వెతికినా కనిపించలేదని, ఎవరికైనా కనబడితే దయచేసి 7396029088 ఈ నెంబరికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని వారు మనవి చేశారు. కనిపించ కుండా వెళ్ళిన కొడుకు కోసం తల్లి తండ్రి విలపిస్తూ ఎదురు చూస్తున్నారు.

# కోకో పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి: మద్దతు ధర ౯౦౦ రూపాయలు కొనుగోలు చేయాలి

**ఈదురు గాలులకు నష్టపోయిన రైతులు ఆదుకోవాలి**
**ఏపీ రైతు సంఘం డిమాండ్**

ప్రజా భూమి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతంలోని కోకో రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుకుల సంఘం జీలుగుమిల్లి మండల నాయకులు డిమాండ్ చేశారు. కోకో గింజలు కొనుగోలుకంపెనీలు కుమ్మక్కై కొనుగోలు నిలిపివేయడం వల్ల, రైతులు ఆరపోసుకున్న కల్లాలు లోని కోకో గింజలు తడిసిన, కళ్ళలులోని పంటలను ఆంధ్రప్రదేశ్ రైతు సంగం జీలుగుమిల్లి మండలం అధ్యక్ష, కార్యదర్సులు దాసరి జానకిరామ్ రెడ్డి , సిరి బత్తుల సీతారామయ్యలు దర్భ గూడెం గ్రామంలోని పలు ఉద్యానవని తోటలను పరిశీలన చేశారు. అనంతరం మండల కార్యదర్శి సిరి బత్తుల



సీతారామయ్య మాట్లాడు తూ వెంటనే ప్రభుత్వం కోకో కేజీ 1 కి 900 రూపాయలు మద్దతు ధర కల్పి చి, రైతు లు కు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలి అన్నారు.కౌలుకు తీసుకున్న రైతులు కూడా పూర్తి స్థాయిలో నష్టపోతున్నారని, వారి బాధ వర్ణాతీతం అని, కనీస గిట్టుబాటు ధర లేకఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని వారు ఆవేదనవ్యక్తం చేశారు. ములుగుగే నక్కపైన తాటి పండు పడినట్లు అకాల వర్షాలు కు మండలం లోమామిడి, వర్జినియా జీడికి, అరిటి కి ఈదురుగాలులు వల రైతులు నష్టం వాటిల్లిం దన్నారు. పంట నష్టాలను ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సర్వే చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. తక్షణమే రైతులను ఆదుకోవడానికి కార్యచరణ ప్రక టించి, రైతులకు మద్దతు ధర ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అకాల వర్షంతో తడిచిపోయిన కోకో గింజల కల్లాలను వారు పరిశీలన చేశారు. మద్దతు ధర పైన, పంట నష్టాలు పైన, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను ఆదుకోవడం కోసం, పంట నష్టాలు పైన అధైర్య పడకుండగా రైతులను చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు.

# పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.

నిర్లక్ష్యం అలముకున్న వ్యవస్థల్లో సమూలమార్పులు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. అవసరమైతే ప్రక్షాళన దిశగా కూడా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఏలూరు నియోజకవర్గంలో పారిశుద్ధ్య పరిస్థితులను మరింత మెరుగుపర్చేందుకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగానే ఇప్పటికే 1, 2 సర్కిళ్ళ పరిధిలోని వివిధ సచివాలయాల సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో సమావేశమైన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,,, వారికి పలు సూచనలు చేశారు. పనితీరు మెరుగుపర్చుకోవాలని హితవు పలికారు. లేకుంటే వేటు తప్పదంటూ హెచ్చరికలు జారీ చేశారు. అలాగే తాజాగా మంగళవారం కూడా 3, 4 సర్కిళ్ళ పరిధిలోని డివిజన్లలో పనిచేస్తోన్న పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై సంబంధిత సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, శానిటరీ సెక్రటరీలతో సమావేశమైన ఎమ్మెల్యే చంటి, వారిని వివరాలడిగి తెలుసుకున్నారు.



పారిశుద్ధ్య సిబ్బంది అంతా విధులకు సక్రమంగా హాజరవు తున్నారా? లేదా? అంటూ ప్రశ్నించారు. అలాగే మెరుగైన పారిశుద్ధ్య పరిస్థితులు నెలకొనేందుకు సిబ్బంది సరిపోతున్నారా? అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చే పని నిరంతర ప్రక్రియ అని, ఈ విషయంలో ఎక్కడ అలసత్వం నెలకొన్నా దీనిద్వారా చాలా సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. అందుకే వర్షాకాలం కంటే ముందుగానే ఒకపక్క అధికారులను అప్రమత్తం చేయ డంతో పాటూ ఇంకోపక్క క్షేత్రస్థాయిలో తానే స్వయంగా పర్యటి స్తున్నట్లు స్పష్టంచేశారు. విధులకు సక్రమంగా హాజరుకాని పర్మినెంట్ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఎవ్వరిపై నైనా వేటు తప్పదని హెచ్చరిం చారు. ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తేనే సమూలమార్పులు సాధ్యమవు తాయని అభిప్రాయ పడిన ఎమ్మెల్యే చంటి, ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదేక్రమంలో తానిచ్చిన నినాదాన్ని అందిపుచ్చుకుని డివిజన్లను అత్యంత పరిశుభ్రంగా ఉంచిన పారిశుద్ధ్య సిబ్బందికి ఒక్కొక్కరికీ 10వేల రూపాయలను సొంత నగదును ఇస్తానని ప్రతించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కార్పొ రేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, అదనపు కమిషనర్ జి. చంద్రయ్య, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్, టిడిపి నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, మారం అను, బొద్దాని శ్రీనివాస్, చోడే బాలు, తవ్వ అరుణకుమారి, నాగిరెడ్డి కాశీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చీకటే! ఇది వేలేరుపాడు మండలంలో విద్యుత్ సరఫరా దుస్థితి

ప్రజాభూమి, వేలేరుపాడు

చిన్నపాటి వర్షం పడిన గంటలు తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం చీకట్లో గడపాల్సిన దుస్థితి వెలేరుపాడు మండలానికి ఆనవాయితీగా కొనసాగుతుంది. ఎన్ని ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మాత్రం యధాతథంగానే కొనసాగటం ప్రజల నుంచి నిట్టూర్పులు వినిపిస్తున్నాయి. ప్రతి శుక్రవారం విద్యుత్తు లైన్లో మరమ్మత్తుల పేరుతో సరఫరా నిలిపివేయడం నిరవధికంగా కొనసాగుతున్నప్పటికీ ఈ దుస్థితి ఏమిటన్నా ప్రశ్నలు మెండుగా వినిపిస్తున్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో పాల్వంచ నిచ్చి పూర్తి అడవుల గుండా విద్యుత్తు లైన్లు ఉండేవి. ఆ సమయంలో మండలంలో ఒకరిద్దరు మాత్రమే విద్యుత్ సిబ్బంది పని చేసేవారు. అయినప్పటికీ విద్యుత్ సరఫరా లో ఏ విధమైన ఆటంకాలు ఉండేవి



కావు. ప్రస్తుతం పదుల సంఖ్యలో సిబ్బంది ఉన్నప్పటికీ ,వీరంతా ఏమి చేస్తున్నారు? ఎక్కడ పని చేస్తున్నారు? అర్థం కాని పరిస్థితి నెలకొంది. అదేమంటే జంగారెడ్డిగూడెంలో అంతరా యం నెలకొంది .ఇంకా పైన సరఫరా నిలిపివేశారు .అని చెప్పటం తప్ప దీనంతటికీ పరిష్కార మార్గం ఏమిటన్నది ఉన్నతాధికారుల సైతం ఆలోచించక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. గతంలో సరఫరా కొద్దిపాటి గానే ఉండేది ప్రస్తుతం రెట్టింపు అయింది దాని వలన లో వోల్టేజి సమస్యలు తలెత్తుతు న్నాయి అని కొందరు సిబ్బంది పేర్కొనటం విడ్డూ రంగా ఉంది. విద్యుత్తు వాడకం పెరిగితే తధానుగుణమైన సరఫరాను వృద్ధి చేయాలి తప్ప ఈ విధమైన సమాధానాలు చెప్పటం ఎంతవరకు సవున్న ప్రశ్నలు లేకపోలేదు. పెరిగిన విద్యుత్ అవసరాల నిమిత్తం నెల నెల పిల్లులైతే వసూలు చేస్తున్నారు తప్ప దానికి అనుగుణంగా సరఫరాను సైతం పెంచి ఇవ్వాలన్న ఆలోచన లేకపోవడం ఆ శాఖ పనితీరులో నిర్లక్ష్యాం ఎంత ఉందన్నది ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ విద్యుత్ వెతలపై దృష్టి పెట్టి పరిష్కార మార్గాన్ని చూడాలని మండల ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 10వ తేదీన బుట్టాయిగూడెంలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

ప్రజాభూమి,బుట్టాయగూడెం

ఈనెల 10వ తేదీన బుట్టాయిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో తాడేపల్లిగూడెంకు చెందిన ఆత్మబంధువులం స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్ కు చెందిన గ్రేస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సీనియర్ న్యాయవాది, మాజీ ఎంపీటీసీ ఉద్దండం ఏసుబాబు తెలిపారు. బుట్టాయిగూడెం లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్త్రీ, పురుషులలో వయసుతో నిమిత్తం లేకుండా క్యాన్సర్ బారిన పడుతున్నారని, ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి, చికిత్స పొందడం ద్వారా ఆరోగ్యవంతులు కావచ్చని అన్నారు. ఈ శిబిరం ద్వారా ప్రారంభ దశలో ఉన్న క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి అందించడమే కాకుండా, క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. అత్యంత ఆధునిక పరికరాలతో



సమకూర్చబడిన ప్రత్యేక వాహనం ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడునని చెప్పారు. ఈ శిబిరం ప్రారంభానికి పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు , జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డి సి సి బి) మాజీ అధ్యక్షుడు కరాటం రాంబాబు, ఖమ్మం జిల్లా ఇల్లెందు శాసనసభ్యుడు గుమ్మడి నరసయ్య , రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.రాములు నాయక్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, సర్పంచ్ ఎల్లం వెంకాయమ్మ హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రవేట్ స్కూల్ వాహన డ్రైవర్లకు పోలీసులు కౌన్సిలింగ్

ప్రజాభూమి, కాకినాడ /గొల్లప్రోలు

విద్యార్థుల వాహన డ్రైవర్లకు.. విద్యార్థుల భద్రత ముఖ్యమని సిఐ జి శ్రీనివాస్ తెలిపారు .ఇటీవల చెందుర్తిలో విద్యార్థులతో వస్తున్న ప్రవేట్ స్కూల్ వ్యాన్ పంట కాలువలో బోల్తాపడడంతో స్కూల్ విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను తీసుకెళ్లే వాహన స్కూలు, కాలేజీ వాహన డ్రైవర్లపై గొల్లప్రోలు పోలీసులు దృష్టి సారించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విద్యార్థులు తీసుకెళ్లే వాహన డ్రైవర్లతో సమావేశాన్ని నిర్వహించారు. డ్రైవర్ల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్, వెహికల్ ఫిట్నెస్ డాక్యుమెంట్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ జి శ్రీనివాస్, ఎస్ ఐ ఎన్ రామకృష్ణ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపకూడదని, అదేవిధంగా వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని విద్యార్థుల భద్రతే ముఖ్యమని తెలియపరచి డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై



విద్యార్థుల భద్రత గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అధిగమించినట్లయితే చట్టపరమైన చర్యలను డ్రైవర్ తో పాటు స్కూలు, కాలేజీల యాజమాన్యం మీద కూడా చర్యలు చేపడతామని తెలిపారు.

# ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పనులను పరిశీలించిన ఏపీవో

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల కేంద్రంలోని రాజుపేట కాలనీ గ్రామ పంచాయతీలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం ఏపీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని చేసేవారు ప్రతి ఒక్కరూ తమ యొక్క జాబ్ కార్డులను తీసుకొని రావాలని, మీరు చేస్తున్న చెరువు పూడిక వచ్చి కచ్చితంగా ఒక క్యూబిక్ మీటర్ పని చేసినట్లయితే 307 రూపాయలు వస్తాయని, ప్రతి ఒక్కరు ఉపాధి పనికి వచ్చిన దగ్గర నుండి నాలుగు గంటలు పని చేయాలని తెలియజేశారు. కొత్తగా పద్దెన్మిది సంవత్సరాలు పూర్తి అయ్యి, పని చేస్తామని జాబుకార్డులో పేరు నమోదు చేయించుకోవాలను కుంటే మీయెక్క ఫీల్డ్ అసిస్టెంట్ కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



పద్దెన్మిది సంవత్సరాల నిండని బాల కార్మికులను పనిలోకి వచ్చినట్లయితే ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడం జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డులో పేరు ఉండి వారి పేరు మీద వేరే ఒకళ్ళు పనికి వచ్చినట్లయితే ఏదైనా ప్రమాదం జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్య తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బొర్రా సాయిబాబు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పనివారు, మెట్ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## శ్రీ వివేక ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9 వ వార్షికోత్సవం





ప్రజాభూమి తుని

తుని నియోజకవర్గం తుని మండలం టి వెంకటాపురం గ్రామం లో శ్రీ వివేక ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వివేక 9 వ వార్షికోత్సవం ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ సాధనాల సూరిబాబు, కరస్పాండెంట్ గాలి కృష్ణ, ప్రిన్సిపల్ సాధనాల మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాలి దేవుడు మాస్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు తమకు నచ్చిన రంగంలో ముందుకు పోవాలి అన్నారు. అలాగే విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి సాంస్కృతి సాంప్రదాయాలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులు సాధన కార్యక్రమంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ధాన్యం కుచ్చు బహుమతిగా అందించిన నాగం వెంకటపతి

### ఇర్రిపాక శివ కేశవుల ఆలయంలో పక్షులకు ఆహారంగా ఏర్పాటు

ప్రజా భూమి జగ్గంపేట



గోకవరం మండలం తంటికొండ గ్రామానికి చెందిన గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, విద్యా కమిటీ చైర్మన్ నాగం వెంకటపతి తన అభిమాన నాయకులు తన రాజకీయ గురువు జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కు తన పొలంలో పండిన ధాన్యం వెన్నులతో ప్రత్యేకంగా తయారు చేయించిన ధాన్యం కుచ్చు బహుమతిగా అందించారు. ఈ ధాన్యం కుచ్చును ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేసుల ఆలయంలో పక్షులకు ఆహారంగా అందించేందుకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని వెంకటపతి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) తంటి కొండ దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి బాబి, టిడిపి యువనేత దాసరి సీతారామకృష్ణ, పెద్దాడ వెంకన్న దొర, పిల్ల అర్జున సారధి తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### 25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే





ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం లో పల్లె పండుగ కార్యక్రమం పండగ వాతావరణం లో కొనసాగుతుంది. మంగళవారం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విచ్చేయడంతో ముందుగా మల్లవరం సర్పంచ్ యిడుదల అర్జున్ రావు లక్ష్మి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం 25లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం తీసుకుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్ బాబు, ఘూజింగం సత్తిబాబు, ఎంపీటీసీ మరిసే అరుణ అప్పారావు, ఉప సర్పంచ్ లంక శ్రీను, సత్యం రాజా, మాజీ ఎంపీటీసీ రాజు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ వైస్ చైర్మన్ రాజీవ్, జనసేన నాయకులు జై వీ నాయుడు కుటమి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇర్రిపాక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ మంగళవారం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతీరోజు మెనూ ప్రకారం భోజనం ఉండాలని, పిల్లలకు రుచికరమైన ఆకు కూరలు, కూరగాయలు తో కూరలు చేయాలన్నారు. వంటపాత్రలు శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పిల్లలందరికీ భోజనం వడ్డించారు. ఆయాలను, టీచర్లను పిల్లలను జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యార్థి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఏ విధంగా అందుకుందో పరిశించామని విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించాలని టీచర్లను కోరమని మణి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, జగ్గంపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ బస్వా చినబాబు, తెలుగుదేశం పార్టీ యువ నేత జ్యోతుల సత్యమూర్తి, విద్యార్థిని విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.



## పల్లెల్లో పండగ వాతావరణం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### గోకవరం మండలంలో ఒక కోటి 65 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి జగ్గంపేట/గోకవరం





గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం గోకవరం మండలంలో కామరాజుపేట, కొత్తపల్లి, గోకవరం, తిరుమలయపాలెం, మల్లవరం గ్రామాల్లో జరిగింది. ఒక కోటి 65 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పల్లెల్లో పండుగ వాతావరణం తెచ్చేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆనాడు చంద్రబాబు స్ఫూర్తితో గ్రామాల్లో రోడ్లు వేశారని, జగన్ ప్రభుత్వం 12 వేల కోట్ల కేంద్రం నిధులను ఖర్చు చేయకుండా దారి మళ్లించారని ఆరోపించారు. గతంలోగ్రామ పంచాయతీలకు పార్టీ రంగులు వేసుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ఏమిటో? గ్రామ స్వరాజ్యం ఏమిటో చూస్తారని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గోకవరంలో ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి గోకవరం :



ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మిన ధాన్యానికి 48 గంటల్లో రైతుకు సొమ్ము జమ అవుతుందని, జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినటు వంటి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో భాగంగా మంగళవారం గోకవరం రైతు భరోసా కేంద్రం వద్ద రిబ్బన్ కట్ చేసి ధాన్యం కొలుగోను కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పౌర సరఫరా శాఖ ద్వారా రైతులు ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం రైతుకి నగదు 48 గంటల్లో జమ అవుతుందని ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ బలపరచుకోవాలని తద్వారా దళారీల పెత్తనానికి అడ్డుకట్ట పడుతుందన్నారు. సాగులో ఉన్నటువంటి రబీ ధాన్యాన్ని రైతు స్వేచ్ఛగా అమ్ముకోవచ్చు అన్నారు. పండించినటువంటి ముతక ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రైతులకు సబ్సిడీ ద్వారా యంత్ర సామాగ్రి ప్రభుత్వ అందిస్తుందని దీనిని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా సేకరించిన ధాన్యం లోడుతో కూడిన వాహనాలను ఎమ్మెల్యే నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయ అధికారులు ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకి ఆర్థిక సాయం అందించిన కూటమి శ్రేణులు

ప్రజా భూమి శంఖవరం,



శంఖవరం మండలం జి.కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్ళు దగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన గొనగాల పార్వతి,పల్లా లోవతల్లిల కుటుంబాలు సర్వం కోల్పోవటంతో వారి కుటుంబాలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి శ్రేణులు మంగళవారం పరామర్శించారు. అగ్నిప్రమాదం సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని,ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని కూటమి నాయకులు వారికి భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు బియ్యం,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బద్ది రామారావు,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ),టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్,నియోజవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి సింగిలిదేవి సత్తిరాజు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీబీఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ నియోజవర్గ పొలిటికల్ అడ్మినిస్ట్రేటర్ యాళ్ళ జగదీశ్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శిపెంటకోట మోహన్, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,బద్ది వెంకటరమణ,ఈగల దేవుడు, కరణం సుబ్రహ్మణ్యం,మేకల కృష్ణ,శంఖవరం పార్టీ కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు,కాకినాడ పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సర్నం గోవిందు,జనసేన నాయకులు గాబు సుభాష్, తలపంటి బుజ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుర్రంపాలెం కి మంజూరైన నూతన ట్రాక్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను మంజూరు చేసింది. అందులో భాగంగా జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్ ను జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా టాక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన చెత్తను తరలించేందుకు గ్రామ పంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టాక్టర్లు మంజూరు మంజూరు చేస్తున్నారని ఈ ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందేనని ఇప్పటివరకు చిన్న వాహనాల్లో మాత్రమే సేకరిస్తూ వస్తున్నారు. ఇప్పుడు జనాభా అధికంగా ఉన్న గ్రామాలకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా అవి శుభ్రంగా ఉండటంతోపాటు ఏరోజుకారోజు గ్రామంలోని చెత్తను తరలించేందుకు దోహదపడనున్నాయి. ప్రజారోగ్యం కోసం కుటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కూడా తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు,పడాలబాలాజీ, పడాలరాంబాబు, పడాలదుర్గ, పరాలవిష్ణుమూర్తి,గొనిపాటి రాజు, తాతపూడి సత్తిబాబు,పొండ్రు బాలనాగు,కట్టమూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్

### తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని ,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను, మండపేట కాటా రాజు,మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, సూరపురెడ్డి నరేష్, రేవూరి శ్రీను, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు

## గూడెం క్యాంపస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన నన్నయ యూనివర్సిటీ వీసీ ఎస్ ప్రసన్నశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ ను మంగళవారం వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంపస్ ప్రాంగణాలను, కార్యాలయాలను, వసతీ గృహాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. క్యాంపస్ కార్యాలయంలో సిబ్బంది హాజరు, పనితీరుపై ఆరా తీసారు. అధ్యాపకులు నాణ్యమైన విద్య బోధన అందించాలని విద్యార్థుల ఉన్నతని ఆకాంక్షిస్తూ విద్యను బోధించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ ప్రాంగణాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్యాంపస్ లోని సిబ్బంది అంతా సమిష్టిగా కృషి చేసి క్యాంపస్ ప్రగతికి పాటుపడాలన్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమై వారి సమస్యలు అడుగు తెలుసుకున్నారు. అనంతరం మహిళా వసతి గృహాన్ని సందర్శించి మెస్ లోనే భోజనం చేశారు. విద్యార్థులకు గోరుముద్దులు తినిపించి, అమ్మలా లాలించి వారి ఆలనా పాలనా అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నత విద్యలో రాణించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. గూడెం క్యాంపస్ లో వనరులు వసతులు సమకూర్చి క్యాంపస్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.



ప్రజాభూమి రాజమహేంద్రవరం,

# నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో జాబ్ మేళా

ప్రజాభూమి అమలాపురం




ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభి వృద్ధి సంస్థ సౌజన్యంతో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు జాబ్ మేళా ను ప్రారంభిం చనునచనట్టు జిల్లా నైపుణ్యఅభివర్ది అఫదికారి డి హరి శేషు తెలిపారు. సుమారు 12 కంపెనీలకు చెందిన మానవ వనరుల రిసోర్స్ పర్సన్స్ ద్వారా నిరుద్యో గులకు అర్హత ధ్రువప త్రాలు పరిశీలన అనంత రం ముఖాముఖి ఇంట ర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల నిర్వహణకై అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు కావున నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా జీవనోపాదులు పొందాలని ఆకాంక్షించా రు. మంగళవారం జాబ్ మేళా గోడపత్రికను మరియు మాండేటరీ రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్ పత్రికను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమం లో వికాస జిల్లా మేనే జర్ గోళ్ల రమేష్, రాజేంద్ర, పాల్గొన్నారు.

# వేదాంత కార్యకలాపాలు అడ్డుకున్న నిరుద్యోగులు

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామంలో నిరు ద్యోగులకు ఉపాధి కల్పించాలని గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని డిమఅండ్ చేస్తు నిరుద్యోగ యువత రవ్వ ఆయిల్ ప్లాంట్ ను మంగళ వారం దిగ్భందం చేసారు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేదాంత రవ్వ ఆయిల్ కంపెనీ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉదయం నాలుగు గంటల నుండి నిరుద్యోగ యువకులు వేదాంత రవ్వ ఆయిల్ ప్లాంట్ వద్ద ధర్నా చేపట్టారు. ఉద్యోగులను ఎవ్వరిని ప్లాంట్ లోపలకి వెళ్ళనీయకుండా కార్యకలాపాలు అడ్డుకున్నారు. అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు సర్పంచ్ జోగి రాజేశ్వరి రాజా ఎంపీటీసీ సభ్యులు పెట్ట అప్పారావు గ్రామ పెద్దలు దంగేటి చిట్టిబాబు లంకే భీమరాజు పులిశెట్టి దొరబాబు పలచోళ్ళ బుజ్జి అయితాబత్తుల రాజశేఖర్ పలచోళ్ళ పద్మనాభం తెలిపారు.

# మూగ జీవాలకు మంచి నీరు పెట్టాలి: యాట్ల ! వాటిని ప్రేమతో ఆదరిస్తే అనుభూతే వేరు.



ప్రజాభూమి , రామచంద్రపురం.

మూగ జీవాలను ప్రతీ ఒక్కరూ ఆదరించి ప్రేమ చూపాలని రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు కోరారు. ఈమేరకు మంగళవారం ద్రాక్షారామంలో ఆయన ఇంటి వద్ద ఒక ఆంబోతు నీరసంతో వస్తుండటంతో ఆయన గమనించి వెంటనే ఆవుకు పండ్లు పెట్టి నీరు అందించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ వేసవి కాలంలో విపరీతంగా ఎండలు కాస్తున్న సందర్భంగా ప్రతీ ఒక్కరూ తమ గృహాలు వద్ద మానవ దృక్పథంతో ఒక తొట్టె లో మంచి నీరు పెట్టీ మూగ జీవాలకు దాహం తీర్చాలని కోరారు.వాటిని ఆదరిస్తే అనుభూతే వేరని ఆయన పేర్కొన్నారు.మంచినీరు తాగిన తరువాత ఆంబోతు వెళ్ళిపోకుండా తన చేతిని నిమరడం,నాకడం వంటి పనులు తనకు మంచి అనుభూతిని కలిగించిందని ఈసందర్భంగా నాగేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు.

# అవార్డు గ్రహీత సత్యవర్ధనకు ఘన సన్మానం..



ప్రజాభూమి , రామచంద్రపురం.

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇ.సత్యవర్ధన్ కు "వికసిత్ భారత్ " అనేఅంశంపై చిత్రకళా పోటీల్లో ఆల్ ఇండియా యువచిత్ర కళారత్న" అవార్డును సొంతం చేసుకున్నారు . ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్. రామకృష్ణ విద్యార్థి సత్యవర్ధన్ ను అభినందిస్తూ ఘనంగా సన్మానిం చారు. అదే విధముగా ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెచ్ డి ఓ రవికుమార్ సత్యవర్ధన్ సాధించిన విజయానికి అనందిస్తూ, తోటి విద్యార్థులు సత్య వర్ధన్ ను చూసి ప్రేరణ పొందాలని 2000 రూపాయులు నగదు బవరుమతి అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని సత్యవర్ధన్ కు అభినందనలు తెలిపారు.



# జొన్నాడ ఫైఓవర్ నిర్మాణపనులు వేగవంతం చేయాలి :కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజా భూమి, అమలాపురం




నిలిచిపోయిన జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే దారులను ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా అధికా రులు గుత్తేదారులతో సమావేశం నిర్వహించి రిటైనింగ్ వాల్ , గడర్లు సర్వీస్ రోడ్లు అప్రోచ్ రోడ్లు మడికి, చొప్పెల్ల చెముడు లంక వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం పై సమీక్షించారు. అదేవిధం గా పాసర్లపూడి – మామి డి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులపై సమీ క్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ త్వరిత గతిన మట్టితో నింపుతూ పటిష్ట పరచాలని వీటికి సమాంతరంగా గడ్డర్లు కాస్టింగ్, అప్రోచ్ సర్వీస్ రోడ్లు నిర్మాణాలను చేపడుతూ ఒప్పందం మేరకు సెప్టెంబర్ నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు రహదారుల భద్రత మరి యు ప్రమాదాల నివారణ కొరకు మడికి చొప్పెల్ల, చెముడు లంక గ్రామాల వద్ద జాతీయ రహదారి కి అనుబంధంగా సర్వీస్ రోడ్లను నిర్మించి స్థానిక ప్రజానీక%శీ% రాకపోకలకు మార్గం సుగమం చేయాల న్నారు. ఎంతోకాలంగా నిలిచిపోయిన పాసర్లపూడి– మామిడి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ ప నులు భూసేకరణ జరిగి నంత మేరకు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమ స్యలు త్వరలో పరిష్కరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిషా %శీ% తి, డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవో కే మాధవి, జాతీయ రహదారులు అథారిటీ ఆఫ్ ఇండియా పథక సంచాలకులు సురేంద్ర నాథ్ ,జాతీయ రహదారులు 216 సహా య ఇంజనీర్ వెంకట రమణ, సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే దారుడు రామకృష్ణ, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఏసు బాబు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సోము వీర్రాజు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు

ప్రజాభూమి గోకవరం :





భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుకు రెండోవ సారి ఎమ్మెల్సీ గా నియమితులైన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. మంగళవారం గోకవరం తంటికొండ రోడ్డులోని బీజేపీ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. వీలంకపల్లి, గుమ్మాల దొడ్డి బావోజీపేట మీదగా కోరుకొండ చేరుకుంది. అక్కడ నుంచి బూరుగుపూడి, గాడాల మీదగా రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ చేరుకుంది. కోటిపల్లి బస్టాండ్ నుంచి ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి కంబాల శ్రీనివాసరావు భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ శ్యామల థియేటర్, స్టేడియం రోడ్డు, జాంపేట, దేవి చౌక్, కంబాల చెరువు, వై. జంక్షన్ మీదగా మంజీరా హోటల్ కు చేరుకుంది. మంజీరా హోటల్లో సోము వీర్రాజుకి, కేంద్ర మంత్రులు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, అభినందన సభ, ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ సోము వీర్రాజు గత 40 సంవత్సరాల నుంచి పార్టీకి ఎనలేని సేవలు అందించారని, ఆయన సేవలు గుర్తించిన అధిష్టానం రెండోసారి ఎమ్మెల్సీగా ఎంపిక చేసిందన్నారు. తాను పార్టీలో జాయిన్ అవ్వక ముందే సుమారు 35,000 వేలు సభ్యత్వాలు చేయించడం జరిగిందన్నారు. నాకు సోము వీర్రాజు మార్గదర్శకుడన్నారు ఆయన అడుగుజాడల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సోము వీర్రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గోకవరం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఆళ్ల శివ నాగరాజు, నాయకులు దాసరి ధర్మరాజు బత్తుల నానాజీ, రావిపాటి గోవిందు, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, పసల గణేష్, పచ్చారి నరసింహామూర్తి, వీరాంజనేయులు, కంబాల త్రిమూర్తులు, కర్రీ బండి వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో యువత తదితరులు పాల్గొన్నారు..

# 10 న పామర్రు, రామచంద్రపురంలో మెగా జాబ్ మేళా

## మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాభూమి,రామచంద్రాపురం.



రామచంద్రపురం నియోజవర్గంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకుని ఖాళీగా ఉంటున్న నిరుద్యోగులకు ఇది ఒక శుభవార్తే నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయం, ఆదేశాలు మేరకు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్ సత్యం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి స్థానిక వివిఎస్ఎం కళాశాలలో, అలాగే కె.గంగవరం మండలం పామర్రు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 700 మందికి కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేశామన్నారు. కాకినాడ ఏరియాలో పనిచేసే వారికి రూ.12,400/– వరకు జీతం, ఉచిత భోజన సదుపాయం, ఈ ఎస్ ఐ, పిఎఫ్ కటింగ్ ఉంటాయన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో పని చేసే వారికి రూ.15 వేలు నుంచి 18 వేలు వరకు జీతం ఇస్తారని, భోజన సౌకర్యం, ఈఎస్ఐ, పిఎఫ్ ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు పదవ తరగతి, ఇంటర్ పాసైన మార్క్ లిస్టు, ఆధార్ కార్డు, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలుతో హాజరుకావాలని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుతున్న లైన్స్ క్లబ్ రాజమండ్రి రూరల్

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక కొంతమూరు లో ఉన్న దత్తాత్రేయ వేద విద్య గురుకులం కులంలో ఉన్న వేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ రాజమండ్రి రూరల్ వారిచే, లయన్ డిస్ట్రిక్ట్ 316%దీ% గవర్నర్ లయన్ ఈశ్వర్ కుమార్ అధికారిక పర్యటన సందర్భంగా, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సూరంపూడి రవిద్రనాథ్, సెక్రటరీ లయన్ త్రినాధ్, కోశాధికారి లయన్ మనోహర్ పర్యవేక్షణ లో 60 మంది విద్యార్థులకు, 60 పరుపులు, రెండు అల్మరాలు, అక్కడ ఉన్న గోవులకు 10,000రూపాయలు విలువ కలిగిన పశు గ్రాసం అంద చేసారు. ఈ సందర్భముగా అధ్యక్షులు లయన్ సూరంపూడి రవీంద్రనాథ్ మాట్లాడుతూ, గత నెల ఈ పాఠశాల లో నిర్వహకుల అభ్యర్థన మేరకు 100 కుర్చీలు అంద చేశామని అలాగే ఇప్పుడు డిస్ట్రిక్ట్ గవర్నర్ లైన్ ఈ వి వి ఈశ్వరకుమార్ పర్యటన సందర్భంగా షుమారు ఒక లక్ష రూపాయలు విలువ కలిగిన సామాగ్రి అందచేయటం జరిగింది అని, మన ఇళ్లల్లో ఏ శుభ కార్యక్రమం జరిగిన వేద పండితుల అవసరం ఎంతో ఉందని, ఇక్కడ ఉన్న విద్యార్థులు5 ఐదు సంవత్సరాల నుండి తల్లితండ్రులను వదిలేసి 12 సంవత్సరాలు వేద విద్య అభ్యసిస్తున్నారని వారిని ప్రోత్సహించ వలసిన అవసరం తో ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమం లో లైన్ జోన్ ఛైర్మెన్ లైన్ ఉడతా రంగారావు, రీజినల్ చైర్ పర్సన్ లైనెస్ ముదునూరు వాణిశ్రీ,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రాహుల్ , ప్రముఖ పారిశ్రామికవేత్త లైన్ బి వి ఎన్ రెడ్డి , లీ ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అదనపు జిల్లా జడ్జికి బార్ అసోసియేషన్ వీడ్కోలు.




ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం అదనపు జిల్లా జడ్జి ఎం.శంకర రావు చిత్తూరు ఫోక్స్ కోర్టు నకు బదిలీ అయిన సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి వీడ్కోలు పలికింది. ఈమేరకు మంగళవారం బార్ అసోసిషన్ తరపున అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు ,కార్యదర్శి వరాహ బొడ్డునరసింహ మూర్తి లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధాన సివిల్ జడ్జి, అదనపు సివిల్ జడ్జి లు శంకర రావు సేవలను కొనియాడారు. సీనియర్ న్యాయవాది మాజీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ అదనపు జిల్లా జడ్జిగా శంకర రావు న్యాయవాదులందర్నీ సమద్రుష్టితో చూసారని అందువల్ల అయన కోర్టు నందు జూనియర్ న్యాయవాదులు కూడా కేసులు వాదించగలిగారని అన్నారు .కేవలం 2నెలల సమయం లోనే బార్ తో మంచి అనుబంధం ఏర్ప దినదని అన్నారు . సంయుక్త కార్యదర్శి జానకి వందన సమర్పణ చేయగా.కోశాధికారి చింతపల్లి శ్రీను, కల్చరల్ సెక్రటరి , నారాయణ రావు,లేడీ రిప్రెసెంటేటివ్ పద్మకుమారి, జాయింట్ సెక్రటరీ శేషు సీనియర్ న్యాయవాదులు మాగాపు అమ్మి రాజు,పి. శాస్త్రీ,కముజు సూర్యనారాయణ, పోలిశెట్టి శ్రీనివాస రావు,అల్లం గానిరాజు,బి. సూర్యనారాయణ,పిల్లి మురళి మోహన్, సాయిప్రసాద్, మణిబాబు, జయశంకర్, నరేంద్రకుమార్ రెడ్డి జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ పార్కులో త్వరలోనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాభూమి, రాజమహేంద్రవరం :



స్థానిక 9వ డివిజన్ జెఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాల పక్కన ఉన్న డాక్టర్ నందమూరి తారక రామారావు పార్కులో త్వరలోనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఆ పార్కును సందర్శించారు. పార్కు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రధాన ద్వారంతో పాటు పార్కునకు ఉత్తరం వైపు నుంచి కూడా పార్కులోకి ప్రవేశించేందుకు అవకాశం కల్పించాలని, పార్కు గోడ ఎత్తును పెంచాలని, వాకింగ్ ట్రాక్ నిర్మించాలని ఆయనను కోరారు. పార్కు కమిటీ వారు విన్నపాలపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఉత్తరం వైపున ఒక రోలింగ్ గేటు ఏర్పాటు చేయాలని, పార్కు గోడను రెండున్నర అడుగుల ఎత్తు పెంచాలని, పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. సాధ్యమైనంత త్వరలోనే ఆ పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి బాలమురళీకృష్ణ పార్కు పక్క రోడ్డులో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వైయస్సార్ జిల్లా బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలం భారీ ఈదురు గాలులు, అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను మంగళవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరిశీలించారు. ఇటుకుల పాడు, సావిశెట్టిపల్లెలో పర్యటించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అక్కడ కూలిన అరటి తోటలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం వీచిన గాలివానకు కాశి నాయన మండలంలోని అరటి తోటలు ధ్వంసమయ్యాయి. నిండు కాపుతో ఉన్న చెట్లన్ని నేల పాలు కావడంతో రైతుల వేదన అరణ్య రోదనగా మారింది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోకపోవడం మరింత బాధ కలిగేస్తుందని రైతులు వాపోయారు. గాలులు వర్షాలకు ఇటుకుల పాడు పలు గ్రామాల్లో రైతులు విలవిలలాడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పర్యటించారు. దెబ్బతిన్న తోటలను పరిశీలించారు వారి బాధలను ఆలకించారు అండగా ఉంటామని ధైర్యం నింపారు ప్రభుత్వం తరపున పరిహారం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రైతులలో భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివేట్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ శేషయ్య, కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, నాగసుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, బాలయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి గ్రామస్తులు రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో ఆధార్ సెంటర్

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక మేజర్ పంచాయతీ లోని సచివాలయం 2లో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో ముకుంద రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల గత కొన్ని రోజులుగా ముద్దనూరు సచివాలయం లో జరుగుతున్న ఆధార్ అప్డేట్ ను ఆపివేయడం జరిగింది. మళ్లీ ఏర్పాటు చేయుటకు గాను ఉప్పులూరు సచివాలయండిజిటల్ ఆపరేటర్ నాగేంద్ర కుమార్ కు బాధ్యతలు అప్పగించి మండలంలోని ప్రజలకు ఆధార్ అప్డేట్ సేవా కార్యక్రమానికి పునరుద్ధరణ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఓబులాపురంలో గ్రామ సందర్శనం మండల పరిధిలోని ఓబులాపురం గ్రామపంచాయతీలో ఎంపీడీవో ముకుంద రెడ్డి గ్రామ సందర్శనం చేశారు ఇందులో భాగంగా అంగన్వాడి సెంటర్, ఎస్ డబ్ల్యూ పి.సి సి పాఠశాలను, పరిశుద్ధ పను లను పరిశీలించారు. అలాగే వేసవిలో గ్రామంలోని మూగజీవాలకు దప్పిక తీర్చడం కోసం గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మితమవుతున్న నీటి నీటి తొట్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర రెడ్డి, ఏపీవో గంగయ్య, కార్యదర్శులు బలరాముడు, లోకేశ్వర రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి

### - జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగపూర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ చదువుకుంటున్న స్కూల్లో అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయని అన్నారు. అదే విధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడని అన్నారు. మార్క్ శంకర్ ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారని చెప్పారు.ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ కు. ఈ విషయం తెలిసిందని, పర్యటన రద్దు చేసుకుని సింగపూర్ వెళ్లాలని అధికారులు, నాయకులు సూచించారని పేర్కొన్నారు. అరకు సమీపంలోని కురిడి గ్రామం సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు నిన్న మాట ఇచ్చానని కాబట్టి ఆ గ్రామం వెళ్ళి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకొంటాన'ని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు. మన్యంలో పర్యటన ముగించుకొని పవన్ కల్యాణ్ విశాఖ చేరుకుంటారు. అక్కడి నుంచి సింగపూర్ వెళ్ళేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

## కడప జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపించాలి

### - జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కడప జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపించాలని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత ను కోరారు. మంగళవారం పులివెందులలో టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, మంత్రి సవిత ఆధ్వర్యంలో శ్రీకర్ కల్యాణ మండపంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ ప్రజలతో మమేకం అయ్యారు. సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేశారు. కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం తాలుకా అధ్యక్షులు బోగ్గుల భాస్కర్ రెడ్డి మంత్రి సవిత ను మర్యాద పూర్వకంగా కలిశారు. వేంపల్లి మండల అభివృద్ధి పైన , జిల్లా అభివృద్ధి పైన జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి మంత్రి తో చర్చించారు. వేంపల్లె లో తాగునీటి సమస్య అధికంగా ఉందని శాస్వత పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి సవితను , బీటెక్ రవి ని కోరారు. అలాగే కడప జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వేంపల్లి లో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. అలాగే జిల్లా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లా అండ్ ఆర్డర్ ను పటిష్టం చేయండి

### - జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి మండలం లో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా నిర్వహించాలని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి సీఐ నర్సింహులు ను కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ నరసింహులు ను మంగళవారం జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ సంఘం తాలూకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు శాలువ కప్పి సీఐ ని సన్మానించారు. అనంతరం జయరామిరెడ్డి మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా నిర్వహించాలని, నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని సీఐ ని కోరారు. స్పందించిన సీఐ నర్సింహులు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామని, అలాగే లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా నిర్వహించి, మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నంభూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వటపత్రశాయి అలంకారంలో కోదండరాముని వైభవం

ప్రజాభూమి ఒంటిమిట్ట:









ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు పురాణాల ప్రకారం.. జలప్రళయం సంభవించినపుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామి వారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు. వాహనసేవలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సంజీవని తెచ్చిన సంజీవరాయుడు: ఒంటిమిట్టలోని శ్రీ ఆంజనేయస్వామివారు

**సంజీవరాయని ఆలయ పురాణ ప్రాశస్త్యం ఇలా ఉంది.**

ప్రజాభూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట గుడిలో సీతాలక్ష్మణులు ఇరువైపులా ఉండగా కోదండం ధరించి శ్రీ రామచంద్రుడు దర్శనమిస్తాడు. ఇది అరణ్యవాస కాలం నాటి దృశ్యం. అప్పటికి ఇంకా శ్రీరామచంద్రుని దర్శనం హనుమంతునికి కాలేదు. ఆ కారణం చేతనే ఒంటిమిట్ట గుడిలో ఆంజనేయస్వామి లేడంటారు. రామాలయం అంటే భూమికి దిగిన వైకుంఠమని, రాముని బంటును కావున ఎదురుగా ఉండి సేవ చేసుకుంటానని ఆంజనేయస్వామి చెప్పినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. అందుకే ఒంటిమిట్ట గుడికి ఎదురుగా సంజీవరాయడుగా కొలువుదీరి ఉన్నాడు. రామరావణ యుద్ధంలో వానరులు మరణించినపుడు, లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు రెండుసార్లు హిమాలయ పర్వతాలు దాటి మహేంద్రగిరికి వెళ్లి నాలుగు రకాల సంజీవని మూలికలను ఆంజనేయుడు తెచ్చినట్టు పురాణ కథనం. కావున ఇక్కడి స్వామివారికి సంజీవరాయడని పేరు వచ్చింది. చెరువు కట్ట మీద కూడా ఆంజనేయ స్వామివారు కొలువై ఉన్నారు. నీటి వల్లగానీ, వరిపొలాల్లో తిరుగుతున్నపుడు గానీ, ఈ బాటలో యాత్ర చేస్తున్నప్పుడు గానీ ప్రాణభయం కలగకుండా ఈ ఆంజనేయస్వామి కాపాడతారని భక్తుల నమ్మకం. ఇక్కడి స్వామివారు శారీరక మానసిక రోగాలు పోగొడుతూ భక్తులను అనుగ్రహిస్తున్నారు.

## అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### సమీక్ష సమావేశంలో ఇంచార్జ మంత్రి సవితమ్మ

ప్రజాభూమి, పులివెందుల



ప్రభుత్వ పథకాలను అధికారులు ప్రజల్లోకి తీసుక వెళ్లి బాధ్యతాయుతంగా పని చేయాలి అని బీసీ సంక్షేమశాఖ, జౌళి మంత్రి వైయస్సార్ కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ అన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి అతిథి గృహం లో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకె ళ్లాలని లేకపోతే సెలవు మీద వెళ్ళచ్చు అని బాధ్యతారహితంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం శాఖాపరంగా ప్రస్తుతం అమలు అవుతున్న ప్రభుత్వ పథకాల గురించి ఏ మేరకు ప్రజలకు అందాయి ప్రభుత్వం నుంచి ఇంకా ఏమన్నా అందించాల్సిన అవసరాలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. వ్యవ సాయ శాఖ, హార్టికల్చర్ శాఖ లలో రైతులకు అందుతున్న పథకాలను తెలుసుకు న్నారు. విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్ డి ఏ , సాంఘిక సంక్షేమ శాఖ, రోడ్డు భవనాల శాఖ, విద్యాశాఖ తదితర శాఖల నందు అమలవుతున్న పథకాల గురించి కావలసిన నిధులు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లతో వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. సూర్య ఘర్ పథకం గురించి కలిగే లాభాలను ప్రజలకి అన్ని శాఖల అధికారులు తీసుకెళ్లాలని సూచించారు. గుంతల నింపు పథకంలో మంచి పురోగతి సాధించడం పట్ల సంబంధిత అధికారులను ప్రశంసించారు. మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజలు ట్రాన్స్ఫార్మర్లు కావాలని కోరుకుంటున్నారని పులివెందుల నియోజక వర్గాన్ని ప్రత్యేక స్థానంగా గుర్తించి అవసరం మేరకు వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేసేలా కృషి చేయాలని ఇన్ చార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లా రు. ఇందుకు ఆమె సానుకూ లంగా స్పందించారు. మరొక నెలలో మళ్లీ సమీక్ష సమావేశం జరుగుతుందని, ఆ సమయానికి అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖల్లో పురోగతిని కచ్చితంగా సాధించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకొన బడునని ఆమె అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, తుంగ భద్ర నీటి సంఘచైర్మన్ జోగిరెడ్డి, ఆర్డిఓ,వివిధ శాఖల అధికారులు, తహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చినహామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**విద్యార్థులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం**

**ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి విన్నతుల వెల్లువ**


ప్రజాభూమి, పులివెందుల



అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వా న్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నా రని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందనివిద్యార్థులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారంజగన్ క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమా న్ని నిర్వహించారు. పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైంద న్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలు అయిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ఇంతవరకు నెరవేర్చలేద న్నారు. ఉద్యోగా లు లేక యువత ఖాళీగా ఉన్నారన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ఇంతవరకు అమ్మబడి, ఉచిత బస్సు ప్రయాణం , నిరుద్యోగ భృతి ఇలాంటి పథకాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారన్నారు. అనంతరం ఆయన వారు ఇచ్చిన విన్నతులను స్వీకరించి వారి సమస్యలను నెరవేర్చకు కృషి చేస్తామన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించే శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రామ పట్టాభిషేకం, పుష్పయాగం అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం శ్రీ సీతారాముల వారికి ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అభిషేకం, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పట్టాభిషేక శాంతి హెూమం, పూర్ణాహుతి తదితర హెూమాలు నిర్వహించామన్నారు. అనంతరం రాత్రి శాశ్వత ఉభయదారులు కీ.శే.పోలేపల్లె సుబ్బారాయుడు కుటుంబ సభ్యులచే శ్రీ సీతా రాముల పుష్పయాగం, పట్టాభిషేకం వేద మంత్రోచ్ఛరణతో మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 16 రకాల పుష్పాలను ఆర్యవైశ్య మహిళలు తాళమేలాలతో తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. మహిళలు హారతులు పట్టారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని శ్రీ రామ పట్టాభిషేకాన్ని తిలకించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, శ్రీ వాసవి కళ్యాణ మండపం అధ్యక్షుడు కామిశెట్టి సతీష్ కుమార్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం







కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం వనిపెంట దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు ఇతను బి.మఠం తెలుగుగంగ కాలనీ చెందిన కొక్కు వెంకటేష్ కుమారుడు శ్రీకాంత్ గుర్తింపు. 108 అంబులెన్సు ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించారు.. పరిస్థితి విషమంచడంతో కర్నూలు కి తీసుకు వెళ్తుండగా నంద్యాల టోల్ గేట్ సమిపం లో మృతి చెందాడు అని కొక్కు వెంకటేష్ కుటుంబ సభ్యులు తెలిపారు. కొక్కు వెంకటేష్ కు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు.వ్యవసాయం చేసుకుంటు, కూలి పని చేసి జీవనం సాగించే వాడు. ముగ్గురు కుమార్తె లకు పెళ్లిళ్లు చేసి అప్పు అయినదని చేతికి వచ్చిన కొడుకు సహాయం తో అప్పులు తీర్చు కుందాం అనే ఈ క్రమంలో చేతికి వచ్చిన కొడుకు ఈల మృత్యు వాత పడడం తో బ్రహ్మంగారి మఠం లోని కొత్త బసాపురం గ్రామం లొ విషాద ఛాయలు అలుము కొన్నాయి. బాడీ ని పోస్ట్ మార్ట్ నిమిత్తం తీసుకెళ్లారు అని, వీరిని ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యులు తెలియచేసారు.

ప్రజాభూమి



## ప్రజలు ఓటేసింది... కక్షసాధింపు రాజకీయాలు కోసం కాదు

### టీడీపీ సర్కార్ కు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హితవు



ప్రజభూమి మార్కాపురం

మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు హామీలను నమ్మి జగన్ కంటే మెరుగైన పథకాలు ఇస్తారని ఆశించి ఓటేశారని, కక్షసాధింపు రాజకీయాలు చేసేందుకు కాదని టీడీపీ కూటమి సర్కార్ కు వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హితవు పలికారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోనే టీడీపీ సర్కార్ పై ఉన్న భ్రమలు ప్రజల్లో తొలిగిపోయాయని ఆయన అన్నారు. మేలు చేయకపోగా రాష్ట్రంలో కక్షసాధింపు రాజకీయాలకు కూటమి సర్కార్ తెరలేపటంతో ప్రజలు మరింత ఆక్రోశానికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీని ఫలితమే ఇటీవల కొన్ని స్థానిక సంస్థలకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం నమోదు చేసుకోవడం అని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా టీడీపీ సర్కార్ కక్షసాధింపు రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. అలా కాకుండా కేవలం వైసీపీ నేతలను అరెస్టు చేయడమే లక్ష్యం చేసుకొని కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడితే మున్ముందు ఏపీ ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఎన్నో సంక్షేమ పథకాలు వైసీపీ సర్కార్ అమలు చేసిన అంతకంటే ఎక్కువ సంక్షేమం కూటమి సర్కార్ ఇస్తుందని ఆశించి మీకు ఓటేశారని ఎన్డీయే ఉద్దేశించి ఆయన అన్నారు. కానీ వైసీపీ హయాంలోని సంక్షేమ పథకాలనే కూటమి సర్కార్ పాతరవేయడంతో రగులుతున్న ప్రజలు ఇక కక్షసాధింపు రాజకీయాలే పాలనగా చ్టేసుకొని కూటమి సర్కార్ పాలిస్తే వచ్చే ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూస్తారని ఆయన హెచ్చరించారు

## భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం

### జెండాను ఎగుర వేసిన కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతర కృష్ణ




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం జిల్లా బీజేపీ కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ ఆద్వర్యంలో ఈరోజు బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజుపాలెం కొనకల మెట్ల గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ కిసాన్ మోర్చ అద్యక్షులు బొంతల కృష్ణ హాజరై బీజేపీ జెండా ఎగర వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుండి ఎక్కడ ఎరువుల కొరత లేకుండా చూశారని గత ప్రభుత్వంలో ఎరువుల కోసం రైతులు లాటి దెబ్బలు కూడా తిన్నారని అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ కార్యదర్శి వై సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగరీ సత్యనారాయణ,మొగిలి మల్లికార్జున , మండల అధ్యక్షులు రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి భాషా, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మర్రిపూడి మండల అధ్యక్షుడు సన్నమూరు సుబ్బారావు ప్రజాపతి, జిల్లా యువ మోర్చ మాజీ అధ్యక్షుడు పందిటి మురళీ మరియు తదితరులు పాల్గొన్నారు

## పోలేపల్లికి పుట్టినరోజు సందర్భంగా సత్కరించిన విజన్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



V207A, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భముగా సత్కరించడం జరిగినది, ఈ కార్యక్రమములో వాసవి విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లుమాట్లాడుతూ క్లబ్బు ప్రారంభించినప్పుడు నుండి మరి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని పేదలకు మహిళలకు కుట్టు మిషన్లు వేసవికాలంలో వృద్ధులకు దుప్పట్లు వికలాంగులకు చేతి కర్ర మరియు కళ్ళజోళ్ళు ట్రైబల్ ఏరియాలో స్త్రీలకు చీరలు చదువుకునే పిల్లలకు బుక్స్ ఎస్సీ మరియు బీసీ హాస్టల్లో చదువుకునే పిల్లలకు పరీక్ష ప్యాడ్ లు బాలికలకు ఇస్పాలు అందజేయడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం మాజీ అధ్యక్షులు: గుర్రం రామారావు, రీజియన్ సెక్రటరి: సూరే కేశవరావు పాల్గొనడం జరిగినది.

## చంద్రగిరి అభివృద్ధికి మరో ముందడుగువేసిన ఎమ్మెల్యేపులివర్తి నాని





ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి గోవింద ధామంకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మంగళవారం భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఎమ్మెల్యే పులివర్తి నాని నిరూపించారు.గోవింద ధామం కు స్థలదానం చేసిన రామచంద్రా రెడ్డిని నాని సన్మానించి విరాళాలు అందించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. గోవింద దామం నిర్మాణానికి ఎమ్మెల్యే నాని పట్టుదలతోనే సాధ్యపడింది జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ వెంకటేశ్వర్ ను స్థానికులు దుశ్శాలువాతో సన్మానించారు.మిగతా అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో రూపకల్పన చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. గోవిందధామం త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని గోవింద ధామం ఏర్పాటుకు సహకరించిన రెవెన్యూ ఇతర శాఖలకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రగిరి ప్రజల చిరకాల కళ తీర్చిన ఎమ్మెల్యే నానికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోవిందధామం పూర్తి కావడానికి సుమారు ఐదు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని దీనికి దాతల సహకారం అందించాలని ఆయన కోరారు. చంద్రగిరి మహాప్రస్థానం సేవా సమితి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా నెంబర్ : 573420110000307 గా వుందని దాతలు పై కనపరిచిన అకౌంట్ నెంబర్ ద్వారా గోవింద ధామం అభివృద్ధికి విరాళాలు అందించి సహకరించాలని కోరారు. భూమి పూజ ఒక్క రోజే 25 లక్షలు విరాళంగా వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివరామ సుబ్బయ్య, సి.ఐ.సుబ్బరామ రెడ్డి, చంద్రగిరి సర్పంచ్ రూప రామూర్తి , ఈవో వెంకటరత్నం నాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, నాయకులు వి. రమేష్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, రామమూర్తి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,డిష్ గోపి నాథ్, కాపు వీధి సునీల్,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,తులసి రెడ్డి,ఉగ్రాణంగురునాథ్ రెడ్డి, మునిరత్నం రాయల్, మంగాపురం భాస్కర్, మన్సూర్, రాజారాయల్, టైలర్ శంకర్, కేకే మూర్తి, హుస్సేన్, హరి, బుజ్జి, గ్యాస్ నాగరాజ,తో పాటు అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ యోగ ఆశ్రమం సందర్శించిన శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి

ప్రజాభూమి,రామచంద్రపురం

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ విజయేంద్ర సరస్వతి మంగళవారం తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని ప్రాణ యోగ ఆశ్రమాన్ని సందర్శించి శ్రీరామ భక్తులకు భక్తి సందేశం ఇచ్చారు.తిరుపతి జిల్లా రామ చంద్రాపురం మండలంలోని శ్రీ కైలాస్ స్వామి స్థాపించిన ప్రాణ యోగ ఆశ్రమాన్ని శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ విజయేంద్ర సరస్వతి మంగళవారం సందర్శించారు. ప్రాణ యోగ ఆశ్రమానికి విచ్చేసిన జగద్గురువులు శ్రీ విజయేంద్ర సరస్వతి వారికి ఆశ్రమ నిర్వా హకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారు గోపూజ, తులసి కోటకు పూజ చేసి ఆశ్రమంలో



జరుగుతున్న శ్రీరామ ఉత్సవాలలో పాల్గొని శ్రీ సీతారామ లక్ష్మణులకు పూజలు చేశారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న శ్రీరామ భక్తులకు భక్తి సందేశం ఇస్తూ సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించు కోవాలన్నారు.



తరువాత ఆశ్రమ ప్రక్కన ఉన్న అడవిలో మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని 200 మంది భక్తులు ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో రక్తదానం చేశారు.. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు భక్తులందరికీ ఆశీర్వచనం చేశారు.

## జిల్లా అధికారుల సమన్వయంతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**- భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు**
**- టీటీడీ ఈవో శ్రీ జే.శ్యామలరావు**
**భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు:**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**సీతారాముల కళ్యాణానికి పటిష్ట బందోబస్తు, పార్కింగ్ :**
**- జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్**





ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకుకడప జిల్లా యంత్రాంగం, టిటిడి సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు వెల్లడించారు. ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలోని పరిపాలన భవనం సమావేశ మందిరంలో మంగళవారం ఈవో, కలెక్టర్ శ్రీ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, టిటిడి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణానికి టిటిడి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాలు సమర్పణ

శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రివర్యులు గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

**ఇంజినీరింగ్**:కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న గ్యాలరీలలో భక్తులు సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేశాం.- ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టాం.కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశాం.కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాం. ఆలయ ప్రాంగణంలో నడిచే భక్తులకు ఎండ వేడి ఉపసమనం కొరకు ఆలయ నాలుగు మాడ వీధులలో వైట్ పెయింట్ వేశాం. ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళేందుకు జర్మన్ షెడ్డు ఏర్పాటు చేశాం.శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజితో 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు ఆలయం , కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 వివిధ దేవతామూర్తుల ప్రతిమలు, భక్తులు సులువుగా గుర్తించేదేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేశాం.

**నిఘా మరియు భద్రత:** టిటిడి విజిలెన్స్ విభాగం నుండి 350 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 2500 మంది భద్రతా సిబ్బందితో పటిష్ట భద్రత.- అదేవిధంగా 130 సిసి కెమెరాలు, 20 డ్రోన్ లు ఏర్పాటు.4 ఫైర్ ఇంజన్లు, ఒక అత్యవసర వాహనాలతో పాటు అత్యవసర సేవలందించేందుకు ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంల ఏర్పాటు సాలాబాద్ జంక్షన్ నుండి సాయినగర్ వరకు దాదాపు 21 కి.మీ మేర లైటింగ్, సూచిక బోర్డులు, మొబైల్ పెట్రోలింగ్, పర్యవేక్షణ టీంలు ఏర్పాటు

**అన్నప్రసాదాలు:** శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద అన్నప్రసాద వితరణ జరుగుతోంది.

కల్యాణాని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి లెమన్ రైస్, చక్కర పొంగలి, బిస్కెట్ ప్యాకెట్, కారాసు అందిస్తాం- బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, వాటర్ టబ్బుల ద్వారా నీటి సరఫర, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తాం.

రవాణా ఆర్టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో మొత్తం 625 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం - ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు 20 బస్సులు ఏర్పాటు చేశాం.

పుష్పాలంకరణలు- కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేసేందుకు చర్యలు తీసుకున్నాం. మొదటిసారి ఆలయ ప్రాంగణంలో కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేశాం.

సాంస్కృతిక కార్యక్రమాలు:

శ్రీ సీతా రాముల కల్యాణంలో గోవిందనామ సరళిలో శ్రీ రామనామ భజనామృతం- హెచ్ డిపీపీ - (18), దాస సాహిత్య ప్రాజెక్టు - (4,) అన్నమాచార్య ప్రాజెక్టు- (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వైద్యం 13 వైద్య శిబిరాలు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

పారిశుధ్యం కళ్యాణ వేదిక ఆలయ పరిసరాలలో 250 మరుగుదొడ్లు, టిటిడి జిల్లా యంత్రాంగం సమన్వయంతో 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తారు

డిప్యూటేషన్ సిబ్బంది - శ్రీవారి సేవకులు 500 మంది టీటీడీ డిప్యూటేషన్ ఉద్యోగులు, 2500 మంది శ్రీవారి సేవకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తారు.ఈ ఏడాది సీతారాముల కల్యాణోత్సవంలో విధులు నిర్వహించే సిబ్బందికి నాలుగు సార్లు తిరుపతి శ్వేత భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎస్వీబీసీ- శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల వీక్షించేందుకు వీలుగా హెచ్‌డి క్యాలిటీతో ప్రత్యక్ష ప్రసారం అందిస్తాం. కడప జిల్లా కలెక్టర్ శ్రీ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్క్ లు, సైన్ బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర విభాగాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాలు, కంట్రోల్ రూం ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.

అంతకుముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని జిల్లా అధికారులు, టిటిడి అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సమావేశంలో సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త శ్రీ పెందుర్తి వెంకటేష్, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## టిడిపిలో భగ్గుమన్న వర్గ విభేదాలు :ఇంచార్జ్ మంత్రి సాక్షిగా ఎమ్మెల్సీ పై దాడికి యత్నం

### మంత్రి సవితమ్మ జోక్యంతో సజావుగా సాగిన సభ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులలో టిడిపి నాయకుల మధ్య విభేదా లు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. శాసనమండలి సభ్యులు రామగోపాల్ రెడ్డిపై పార్థసారధి రెడ్డి వర్గం దాడికి ప్రయత్నించారు. మంగళ వారం పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఇంచార్జ్ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి )లు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం అవుతుండ గా పార్థసారధి రెడ్డి వర్గ నాయకులు ఒక్కసారిగా ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి పై దాడి కి పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా సమావేశం రసాభాసగా మారింది. కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ సాక్షిగా ఇరువర్గాలు బాహాబాహీ కి దిగారు. ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి వర్గం,పార్థసారథి రెడ్డి వర్గం చాలా కాలంగా వర్గ విభేదాలు ఉన్నాయి. జిల్లా ఇన్చార్జ్ మంత్రి



సవితమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి లు ఇరువర్గాల ను శాంతింప చేశారు. దీంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా ప్రారంభమై నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధి కొరకై ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించామని దానికి మంత్రి సవితమ్మ చేయూతనందించాలని, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని ఆమెకు తెలిపారు. తదనంతరం నాయకులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ పులివెం దులలో టిడిపి పార్టీ ఓటు బ్యాంకు పెరిగిందని, ఈ సమావేశానికి వచ్చిన కార్యకర్తల ఉత్సాహాన్ని చూసి కనుల పండుగగా ఉందన్నారు. తదనంతరం ఇంచార్జ్ మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సమావేశా నికి హాజరైన కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని, ఈ ప్రాంతం నుండి ఇద్దరు ముఖ్యమంత్రులుగా ఉండి కూడా పులివెందుల అభివృద్ధిని విస్మరించారు. ఇక్కడ ఉన్నటువంటి సమస్యలను నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారు, ఈ సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకుపోయి అభివృద్ధిలో పులివెందుల నియోజకవర్గం ముందుకు దూసుకుపోయే విధంగా తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.



## ఐ కాన్ స్టార్ అల్లు అర్జున్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎన్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

ఐ కాన్ స్టార్,స్టైలిష్ స్టార్,జాతీయ ఉత్తమ నటుడు అవార్డు గ్రహీత అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో లిసినీ నటుడు,మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్.ఎన్రెడ్డిము మ్మడి.నరసింహ రెడ్డి అల్లుఅర్జున్ను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎం. ఎన్.రెడ్డి అల్లు అర్జున్ తో మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారు. తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న అల్లు అర్జున్ భవిష్యత్తులో నెంబర్ వన్ స్టార్ గా ఎదగాలని ఆకాంక్షించారు.. తెలుగు చలనచిత్రానికి ముఖ చిత్రంలా రూపుదిద్దుకోవాలని అన్నారు. అల్లుఅర్జున్ను కలిసిన వారిలోరాఘవరెడ్డి, సత్య నారాయణరెడ్డి, ఎర్రగొల్ల రాజు అభిమానులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677